




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

శుక్రవారం 4 జూలై 2025 పేజీలు 11


నాణ్యమైన ఉత్పత్తులతో

# ప్రపంచ దేశాల డిమాండ్‌ను ఆకర్షించాలి

**అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి పరుగులు  పరిశ్రమల నిర్మాణానికి అనువైన స్థలంగా తెలంగాణ**

**కేసి తండాలో మలబార్ గోల్డ్ యూనిట్ ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి**






మహేశ్వరం, మేజర్ న్యూస్ (జులై 03 :) తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు సరైన ప్రాంతంగా నిలుస్తూ రానున్న రోజుల్లో ప్రపంచ దేశాలకు ఐటి, ఫార్మా రంగాలతో పాటు, నగల వ్యాపారంలోను అగ్రగామిగా నిలుస్తుందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం, కేసి తండాలో నూతనంగా నిర్మించిన మలబార్ గోల్డ్ కంపెనీని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు, కంపెనీ యాజమాన్యంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం మాట్లాడుతూ 3.7 ఎకరాల్లో నిర్మించిన ఈ యూనిట్లో ప్రత్యక్షంగా 2750 మందికి ఉద్యోగ కల్పనతో ఉపాధి కల్పిస్తున్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో రాణించడానికి అనేక రంగాల్లో ప్రోత్సాహం కల్పిస్తూ పెట్టుబడిదారులకు రక్షణ కల్పిస్తూ ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు. తెలంగాణను వ్యాపార కేంద్రంగా నిలపడానికి అనునిత్యం సరికొత్త ప్రణాళికలతో ముందుకు వెళుతూ రానున్న రోజులను దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రైజింగ్ 2047 తో ఈ డిసెంబర్ నాటికి అభివృద్ధి ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామని దానికి అనుగుణంగా ప్రతి శాఖను సమన్వయం చేసుకొని నిర్ణయించుకున్న లక్ష్యాన్ని పూర్తి చేయడానికి ప్రతి ఒక్కరు కట్టుబడి పని చేయాలని అన్నారు. ప్రముఖ మలబార్ గోల్డ్ కంపెనీ తమ ఉత్పత్తులను మహేశ్వరం నియోజవర్గంలో ప్రారంభించడం వీటి ద్వారా ప్రపంచ దేశాలకు  నాణ్యమైన ఉత్పత్తులను ఎగుమతి చేస్తూ తెలంగాణ రాష్ట్రానికి దిక్సూచిగా మారాలని ఆకాంక్షించారు. మహేశ్వరం నియోజకవర్గంలో ఫోర్త్ సిటీని నిర్మించడంలో  పనుల పురోగతి పై ప్రత్యేక అధికారులను నియమించడం వారి ద్వారా పనుల వేగవంతానికి అనునిత్యం పర్యవేక్షణ నడుస్తుందని, స్కిల్ యూనివర్సిటీ తో యువతకు మెరుగైన శిక్షణతో తక్కువ కాలంలో ఎక్కువ ఉద్యోగాలు కల్పించడానికి ప్రత్యేకంగా అనేక శాఖలతో స్కిల్ యూనివర్సిటీని అభివృద్ధి చేస్తున్నామని, ఇప్పటికే విద్యార్థులకు శిక్షణ తరగతులు కూడా ప్రారంభమయ్యావని నిర్మాణ పనులు పూర్తి చేసి స్కిల్ యూనివర్సిటీలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేల్ ర్, దెప భాస్కర్ రెడ్డి, నిర్మల జగ్గారెడ్డి, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి సంజయ్ కుమార్, మలబార్ గ్రూపు చైర్మన్ ఎంపీ అహ్మద్, వైస్ చైర్మన్ అబ్దుల్ సలాం కె.పి,  ఈడి నిషాద్, ఆషార్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు గ్రామ అధ్యక్షుల సమ్మేళనంలో ఖర్గే ముఖాముఖి

**- రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**



వికారాబాద్, మేజర్‌న్యూస్ (జూన్ 03)ః నేడు హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో జరగబోయే కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుల సమ్మేళనం బహిరంగ సభను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ పిలుపునిచ్చారు. మిగతా 3లో

## సీఎం రేవంత్‌రెడ్డికి ఘనంగా స్వాగతం పలికిన ఏనుగు జంగారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్( జూలై 03): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, ఎంఎల్‌సీ, పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్‌లు మహేశ్వరం పర్యటనలో భాగంగా టీపీసీసీ ప్రధానకార్యదర్శి ఏనుగు జంగారెడ్డి జగమాలతో ఘనంగా స్వాగతం పలికారు. గురువారం మహేశ్వరం కేంద్రంలో మలబార్ గోల్డ్, డైమండ్ ప్రైవేట్ లిమిటెడ్ మ్యానుఫాక్చరింగ్ యూనీట్‌ను ప్రారంభించడానికి విచ్చేసిన సీఎం, పీసీసీలకు తుక్కుగూడ ఔటర్ రింగ్‌రోడ్డు వద్ద జంగారెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం ఇంచార్జీ కేఎల్‌ఆర్, మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్, నాయకులు కలిసి భారీ గజమాలతో స్వాగతం పలికారు.

## రోడ్డు నిర్మాణానికి అడ్డంకులు

- పాత పోలీస్ స్టేషన్‌లో నిలిచిపోయిన రోడ్డు నిర్మాణ పనులు
- ఉన్న రోడ్డును తవ్వేసి నిర్లక్షణంగా వదిలేసిన వైనం
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- మున్సిపల్ అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలంటున్న వాహనదారులు



వికారాబాద్, మేజర్‌న్యూస్ (జూన్ 03)ః వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 28వ వార్డు గాంధీ కాలనీ పాత పోలీస్ స్టేషన్ రోడ్డులో టియుఎఫ్ఐడిసి నిధులతో సుమారు 34 లక్షలతో నూతన సీసీ రోడ్డు వేసేందుకు కొనసాగుతున్న పనులు ఆగిపోయినట్లు తెలుస్తుంది. మిగతా 3లో

## మున్సిపాలిటీకి రు.39.72 కోట్లు

మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మహ్మద్‌అలీఖాన్ బాబర్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జులై 03): షాద్‌నగర్ మున్సిపాలిటీని వార్డుల వారిగా అభివృద్ధి చేసేందుకు గాను టియుఎఫ్ఐడిసి పథకం కింద రు.32.72 కోట్ల నిధులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మంజరు చేయించారని షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మహ్మద్‌అలీఖాన్ బాబర్ తెలిపారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మిగతా 2లో

## చీర్యాలలో అర్ధరాత్రి ఎర్రమట్టి దొంగలు..!

**-ప్లాట్ల యజమానుల నిఘాతో పట్టుబడ్డ దొంగలు - పోలీసులకు అప్పగింత**

**-రెవెన్యూ, పోలీస్ శాఖల అలసత్వంపై స్థానికుల ఆగ్రహం**




మట్టి తరలింపుకు వచ్చిన లారీ..

**కీసర,మేజర్ న్యూస్ (జూలై 3):**కీసర మండలంలోని చీర్యాల రెవెన్యూ పరిధిలోని ఖాళీ ప్లాట్లలో అర్ధరాత్రి ఎర్రమట్టి అక్రమ తవ్వకాలు కలకలం రేపాయి. స్థానికులు నిఘా పెట్టి పట్టుకున్న ఈ ఎర్ర మట్టి దొంగలను పోలీసులకు అప్పగించారు. మిగతా 3లో

# ఎఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కర్గేకి స్వాగతం పలికిన సీఎం రేవంత్ రెడ్డి







శంషాబాద్, మేజర్ న్యూస్ (జూలై 03) : అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున కర్గే తెలంగాణ రాష్ట్ర పర్యాటకు హైదరాబాద్ వస్తున్న నేపథ్యంలో శంషాబాద్ విమానాశ్రయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్తో, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారల ఇంచార్జి దీపాదాస్ మున్షీలతో కలిసి ఆయనకి ఘనస్వాగతం పలికారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మల్లికార్జున కర్గేకి పుష్ప గుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఆహార భద్రత పథకం ద్వారా రైతులకు కంది విత్తనాలు పంపిణీ



నందిగామ, మేజర్‌న్యూస్ (జూలై 03):నందిగామ మండల వ్యవ సాయ శాఖాధికారి ఆధ్వర్యంలో గురువారం స్థానిక రైతువేదికలో రైతులకు కందివిత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్ఆర్జి 52 రకం కంది విత్తనాలు 12 క్వింటాళ్ళను రైతులకు ఉచితంగా పంపిణీ చేసి మాట్లాడుతూ విత్తనాలు కావాల్సిన రైతులు తమభూమి పట్టాదారు పాస్‌బుక్కు జిరాక్స్ తీసుకొని ఆయా వ్యవసాయక్లస్టర్ ఏఈఓలకు సంప్రదించాలని కోరారు. ప్రతి ఎకరానికి ఒక ప్యాకెట్ చొప్పున కంది విత్తనాలు ఇవ్వడం జరుగుతుందని, ఈ విత్తనాలు తీసుకున్న రైతులు తప్పనిసరిగా తమ పొలంలో వేసుకోవాలని, అట్టి భూమి వివరాలు జియో ట్యాగింగ్ ద్వారా ఆన్‌లైన్ చేయడం జరుగుతుందని ఏఓ వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు, ఏఇఓలు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీకి రు.39.72 కోట్లు

**మొదటిపేజీ తరువాయి...** పురపాలిక పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు చకచకా సాగించేందుకు ఎమ్మెల్యే కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. ప్రస్తుతం మంజూరయిన నిధుల ద్వారా సిసి రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజి, పార్కుల అభివృద్ధి, ప్రహరీగోడల నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. వార్డుల్లో విద్యుతీకరణ కోసం పాత స్థంబాలు, వైర్లను తొలగించి కొత్తవి ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ నెల 5 నుండి అభివృద్ధి పనులు ప్రారంభమవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ అగ్గనూరి విశ్వం, పట్టణ అధ్యక్షులు కొంకళ్ళ చెన్నయ్య, గిరిజన ఆదివాసి రాష్ట్ర కోఆర్డినేటర్ రఘు నాయక్, బాల్‌రాజ్‌గౌడ్, అగ్గనూరి భస్వం, ఇబ్రాహిం,జాంగారి రవి, ముబారక్, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసినీ అందజేసిన అందేల శ్రీరాములు యాదవ్



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 03): జన ప్రియ మహానగరంలో 31వ డివిజన్ కు చెందిన బాధితునికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసి చెక్కును అందజేసిన అందెల శ్రీరాములు యాదవ్.మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జనప్రియ మహానగర్ పరిధిలో డి. సాయి మంజూరీ కీ రెండు లక్షల రూపాయలు చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి నేపథ్యంలో కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి రాజు ముదిరాజ్ లతో పాటు మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి రాజు ముద్రాజ్, రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, అభిమన్యు, రాజు, వెంకట్, అరవింద్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నూతన అధ్యక్షుడు రామచంద్రరావును కలిసి శుభాకాంక్షలు తెలిపిన శంకరపల్లి బిజెపి నాయకులు



శంకరపల్లి మేజర్ న్యూస్ (జూలై 3) ఇటీవల బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా నూతనంగా నియమింపబడిన రామచంద్రరావును జిల్లా అధ్యక్షుడు రాజగోపాల్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం ఆధ్వర్యంలో శంకర్పల్లి నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా బిజెపి పార్టీలో ఎనలేని కృషి చేస్తున్న రామచంద్రరావును రాష్ట్ర అధ్యక్షునిగా నియమించడం సంతోషకరమని అన్నారు. బిజెపి పార్టీలో కష్టపడ్డ ప్రతి నాయకుడికి గుర్తింపు ఉంటుందని వారు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు ఆధ్వర్యంలో తాము బిజెపి పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాములు గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు వాసుదేవ్, సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, నరసింహ, బయన్న మరియు బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాల్లో సవరణలపై బిఎల్ఓలకు శిక్షణా కార్యక్రమం



కొత్తూర్, మేజర్‌న్యూస్ (జూలై 03):కొత్తూర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో గురువారం మండలంలోని వివిధ గ్రామాల బూత్‌స్థాయి అధికారులకు ఓటరు జాబితాల్లో సవరణలపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. తహసీల్దార్ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ రాజస్వమండలాధికారిణి ఎన్.ఆర్ సరిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓటరు నమోదుకు సంబంధించిన అంశాలతో పాటు ఓటరు జాబితాలో తప్పుల సవరణ, ఓటరు ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి తనఓటు మార్చుకునే దానికి చేపట్టవలిసిన చర్యలు, అదేవిధంగా ఓటర్ల జాబితాలో మృతిచెందినవారి పేర్లను గుర్తించి తొలగించుట తదితర విషయాలపై శిక్షణలో ఆర్‌డిఓ సరిత బిఎల్‌ఓలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌ఎంటి ఇమాన్యుల్, ఎలక్షన్ డిటి బాలవర్ధన్, నాయబ్ తహసీల్దార్ జంగయ్య, వివిధ గ్రామాల బిఎల్‌ఓలు, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం

★మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ ఎల్మటి దేవేందర్‌రెడ్డి

★రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావుకు శుభాకాంక్షలు తెలిపిన , ఎల్మటి,అందెల శ్రీరాములు



కందుకూరు, మేజర్ న్యూస్ ( జూలై 03): తెలంగాణలో టీబీజేపీ నూతన అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడంమే లక్ష్యంగా పనిచేస్తామని మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ ఎల్మటి దేవేందర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ బీజేపీ కొత్త అధ్యక్షుడిగా రామచంద్ర రావు ఎన్నికైన సందర్భంగా గురువారం రాష్ట్ర కార్యాలయంలో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.నూతన అధ్యక్షుడి నాయకత్వంలో బూత్ స్థాయి నుండి బలోపేతం చేసి స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతామని దేవేందర్‌రెడ్డి తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి




తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జులై 03) : ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి పతం వైపు నడిపించాలన్న సంకల్పంతోనే పాఠశాలలోని మౌళిక సదుపాయులు కల్పించడం కోరకు కృషి చేయడం జరుగుతుందని రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎర్ర సుధాకర్ రెడ్డి తెలిపారు. మండల పరిదిలోని చీపురుంతల గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎర్ర సుధాకర్ రెడ్డి చుక్కాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించి అక్కడ విద్యార్ధులకు మౌలిక వసతులు కల్పించాలని తన సొంత డబ్బులతో విధ్యార్థులకు బాత్రూమ్స్ సౌకర్యాన్ని కల్పించేందుకు గురువారం కొబ్బరికాయలు కొట్టి బాత్రూం లకు శంకుస్థాపన చేయడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల్కోటి, పాండు, స్థానిక మాజీ ఎంపిటిసి దాసరి యాదయ్య, చీపునుంతల మాజీ సర్పంచ్ రఘుపతి, ఉపాధ్యాయులు కొండల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, పిఈటి శంకర్, గ్రామస్తులు కడారి పర్వతాలు, కోడిగంటి నరసింహ, దుగ్గపురం రఘు, లాలయ్య, దరువుల జంగయ్య తదితరులు పాల్గోన్నారు.

## పొంగుతున్న మురుగు... దుర్వాసనతో పరుగు

### శాశ్వత పరిష్కారం చేపట్టాలంటున్న శ్రీరామ కాలనీ ప్రజలు




జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 03):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో డ్రైనేజీ మురుగు పొంగుతుంది. దీంతో ప్రయాణికులు, స్థానిక ప్రజలు దుర్వాసనతో పరుగులు పెట్టే పరిస్థితి నెలకొంది. జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో డ్రైనేజీ మురుగుకు శాశ్వత పరిష్కారం లభించడం లేదని స్థానిక ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ప్రధాన రహదారిలో మురుగు నీరు పారడంతో అటు వాహనదారులు, పాదాచారులు అనేక ఇబ్బందులు పడుతూ దుర్వాసనతో పరుగులు పెట్టే పరిస్థితి అక్కడ నెలకొందని అంటున్నారు. మురుగునీరు రోడ్లపై ఆగడంతో దోమలు వృద్ధి చెంది రోగాల బారిన పడుతున్నామని ఆవేదన చెందుతున్నారు. వర్షం పడితే శ్రీరామ కాలనీలో డ్రైనేజీ మురుగు పొంగడం, మున్సిపల్ సిబ్బంది వారంలో ఒక్కసారైనా ఇక్కడ పనిచేయడం షరా మామూలైందంటున్నారు.మున్సిపల్ అధికారులు స్పందించి మురుగు రోడ్డుపై పారకుండా శాశ్వత పరిష్కారం చేపట్టాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.

# చీర్యాలలో అర్ధరాత్రి ఎర్రమట్టి దొంగలు..!



మట్టి తరలింపుతో ప్లాట్లలో ఏర్పడ్డ.. గుంతలు

మొదటిపేజీ తరువాయి...
సర్వే నంబర్లు 91, 92, 94లో ప్రవీణ్‌నగర్, శ్రీనివాస్‌నగర్ కాలనీల్లో బుధవారం అర్ధరాత్రి పెద్ద లారీలు, జేసీబీలతో మట్టిని అక్రమంగా తరలిస్తుండగా, అప్రమత్తమైన ప్లాట్ల యజమానులు నేరుగా రంగంలోకి దిగారు. చాకచక్యంగా వారిని అడ్డుకుని, కీసర రెవెన్యూ అధికారులకు, పోలీసులకు సమాచారం అందజేసి పిర్యాదు చేశారు.

**"లక్షల రూపాయలు పెట్టి ప్లాటు కొంటే.. అందులో మట్టిని దొంగలించడమా?"**

బాధితుడు కొత్త శ్రీనివాస్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేస్తూ, "మేము చదును చేసిన మా ప్లాట్లలో ఇలా అర్ధరాత్రి అక్రమ మట్టి తరలించడమంటే మేము ఎవరి వద్దకు వెళ్లాలి? కాలనీలో రోడ్లను, ప్లాట్లను గుంతలతో మిగిల్చేశారు. ఇది రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని నాశనం చేస్తున్న పరిస్థితి." అని ఆవేదన వ్యక్తం చేశారు.

**అధికారులు ఏమి చేస్తున్నారు..?**

చాలా రోజులుగా ఈ పరిధిలో మట్టి అక్రమ రవాణా జరుగుతోందని, కానీ రెవెన్యూ, పోలీస్



శాఖలు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. దొంగలపై కఠిన చర్యలు తీసుకుని జేసీబీలు, లారీలు సీజ్ చేయాలని, వాహన యజమానులు, డ్రైవర్లపై క్రిమినల్ కేసులు పెట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

"ఇలా వదిలేస్తే.. రేపు మరొకరి ప్లాట్లో మట్టిని తీస్తారు. ఇది నిలిపివేయాలి" అని ప్లాట్ల యజమానులు ప్రభుత్వాన్ని, పోలీసులను కోరుచున్నారు.

# రోడ్డు నిర్మాణానికి అడ్డంకులు

మొదటిపేజీ తరువాయి... గతంలో ఉన్న సీసీ రోడ్డును నిర్ధాక్షణంగా తవ్వేసి ఇప్పుడు మద్యలోనే పనులను ఆపేసిన పరిస్థితి కనబడుతుంది. సంవత్సరం క్రితం ఆ రోడ్డుకు 6 లక్షల నిధులతో రోడ్డు మరమత్తు పనులు చేయించారు. మరమత్తులు చేయించిన సంవత్సరానికే రోడ్డును తవ్వేసి కొత్త సీసీ రోడ్డు వేసేందుకు పనులు చేపట్టారు. గత 20 రోజుల క్రితం రోడ్డును మొత్తం తవ్వేసి నూతన రోడ్డు వేసేందుకు కంకర పోసి సిద్దం చేశారు. కాని పనులను స్థానికులు కొందరు ఆపేసినట్లు తెలుస్తుంది. వాస్తవానికి రోడ్డు 40 ఫీట్ల వేయాల్సి ఉంది. కాని స్థానికులు తమ ఇంటి ముందు, షాప్‌ల ముందు పార్కింగ్‌కు స్థలం వదిలేసి రోడ్డు వేయాలని ప్రశ్నించడంతో కాంట్రాక్టర్ పనులు ఆపేసినట్లు సమాచారం. దీంతో పనులను అర్ధాంతరంగా నిలిచిపోవడంతో వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రు. ఉన్న రోడ్డును తవ్వేసి ఇలా మద్యలోనే నిలిపివేయడం ఏంటని పలువురు మండిపడుతున్నారు. మున్సిపల్ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని రోడ్డు నిర్మాణ పనులు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**పనులకు ఆటంకం కలిగించిన వారికి నోటీసులు ఇస్తాం: డిఈ రాకేష్ రెడ్డి**

నూతనంగా వేసే రోడ్డు నిర్మాణంతో స్థానికులు ఎలాంటి ఇబ్బందులు ఉండవు. రోడ్డు నిర్మాణం పూర్తి అయిన తరువాత అందరికి ఉపయోగకరంగా ఉంటుంది. అదేవిధంగా రోడ్డు నిర్మాణ పనులకు అడ్డంకులు వేసే వారికి నోటీసులు అందిస్తాం.. వారి ప్లాట్ విస్తీర్ణం ఎంత ఉంది..? వారి ఎంత వరకు నిర్మాణాలు చేపట్టారు..? అనే కోణంగా దర్యాప్తు చేయిస్తాం. అందరి శ్రేయస్సు కొరకే రోడ్డును వేయడం జరుగుతుంది. ఇందుకు స్థానికులు కూడా సహకరిస్తే పనులను త్వరితగిన పూర్తి చేయిస్తాం..

## నేడు గ్రామ అధ్యక్షుల సమ్మేళనంలో ఖర్గే ముఖాముఖి

మొదటిపేజీ తరువాయి... అఖిల భారత కాంగ్రెస్‌కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే శుక్రవారం(నేడు) హైదరాబాద్‌లాల్ బహదూర్ స్టేడియంలో నిర్వహించనున్న భారీసమావేశానికి సన్నాహకంగా, గురువారం వికారాబాద్ లోని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నివాసంలో సమావేశాన్ని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు,పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి నేతృత్వంలోనిర్వహించారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... ఖర్గే సమావేశంస్థానిక సంస్థల ఎన్నికల్లో దిశానిర్దేశం చేయడానికిమార్గదర్శకంగా ఉంటుందని అన్నారు.నేడు సాయంత్రం 4 గంటలకు సమావేశంఉంటుందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని తప్పక నెరవేస్తామని అన్నారు.పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిమాట్లాడుతూ...ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీప్రకారం ప్రతి పేదవాడికి ఐదు లక్షల రూపాయలవిలువైన ఇందిరమ్మ ఇల్లు కల్పించడమే లక్ష్యమనిగ్రామాల్లో ఇందిరమ్మ కమిటీల ద్వారా ఈ పనిచేపడతాం," అని తెలిపారు.టీ పీసీసీ ఉపాధ్యక్షుడుబొంతు రామ్మోహన్ మాట్లాడుతూ ....కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలే స్థానిక సంస్థ ఎన్నికలో పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు జిల్లా వ్యాప్తంగా మొదట 3500,సెకండ్ విడతలో మరో 3500 అందిస్తామని అన్నారు.తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ,... ఈ సమావేశంప్రతి కాంగ్రెస్ కార్యకర్తను పార్టీ లక్ష్యాలకుఅనుసంధానించే కార్యక్రమమని స్పష్టం చేశారు."ఇంత ప్రాముఖ్యమైన సమావేశాన్ని ఏ పార్టీఇప్పటివరకు నిర్వహించలేదు. ఖర్గే సభ ద్వారాకార్యకర్తలకు స్పష్టమైన దిశానిర్దేశం ఉంటుంది.బీజేపీ చేస్తున్న వికృత రాజకీయాలపై పోరాటానికిసిద్ధం చేయడమే ఉద్దేశ్యమన్నారు. ఈ సమావేశంలో నారాయణ పెట్ ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి,కార్యదర్శి సుబ్బారావు స్థానిక నాయకులుపాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ సహజం...

▶▶ అభినందన సభలో ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి ▶▶ పీర్జాదిగూడ నగర మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి ▶▶ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయపురస్కార గ్రహీత మారోజు కృష్ణయ్య

**మేడిపల్లి మేజర్ న్యూస్ జులై 03**
ప్రతి ఉద్యోగి కి ఉద్యోగ విరమణ సహజమని పీర్జాదిగూడ నగర మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి అన్నారు. ఈ మేరకు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలోని మేడిపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బయోసైన్స్ ఉపాధ్యాయునిగా సేవలందించిన, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయపురస్కార గ్రహీత మారోజు కృష్ణయ్య ఉద్యోగ విరమణ సందర్భంగా గురువారం యం కన్వెన్షన్ హాల్లో ఘణంగా అభినందన సభను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదులగా ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి.మాజి మేయర్ జక్క వెంకట్ రెడ్డి. మాజి కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి పాల్గొని కృష్ణయ్య విధ్యార్థులకు చేసిన సేవలను అభినందిస్తూ.. శాలువాతో -సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం మాజి మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ..మారోజు కృష్ణయ్య నిరంతర సేవలు, విధ్యార్థుల ప్రగతికి పునాదులు వేశారణి



పదవీవిరమణ పొందిన ఉపాధ్యాయున్ని సన్మానిస్తున్న మాజి మేయర్ జక్క వెంకట్ రెడ్డి

కొనియాడారు. విద్యారంగంలో ఆయన చేసిన సేవలు మిగతా ఉపాధ్యాయులకు స్ఫూర్తిగా నిలవాలని పలువురు అభిప్రాయ పడ్డారు. అనంతరం విధ్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ, బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఎడవల్లి రఘువర్ధన్ రెడ్డి, నాయకులు జావీద్ ఖాన్, ప్రదానోపాధ్యాయులు సత్యప్రసాద్, పీఆర్టీయు రాష్ట్రనాయకులు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు. తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరిక

## వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు సుభాష్ గౌడ్

**మోమిన్ పెట్ మేజర్ న్యూస్ జూలై (3)**
కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పలు సంక్షేమ పథకాల అభివృద్ధి చూసి బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని వికారాబాద్ జిల్లా కార్యదర్శి సుభాష్ గౌడ్ పేర్కొన్నారు గురువారం మోమిన్పేట్ మండల పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు యువ నాయకులు 70 మంది శాసనసభాపతి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి చూసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని అన్నారు కాంగ్రెస్ మేనిఫెస్టో ఆరు గ్యారెంటీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని అన్నారు రైతు భరోసా షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి గృహ జ్యోతి పెన్షన్స్ ఉచిత బస్సు



సౌకర్యం ఉచిత కరెంటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి గ్రామ ప్రజలలో అత్యుత్తమమైన పాలన అందిస్తున్న పార్టీ కాంగ్రెస్ దేనని అన్నారు

ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ కార్యకర్తలు చంద్రకాంత్ మైపాల్ రాజు నరేష్ కుమార్ ప్రమోద్ ఆనంద్ రాజ్ నాగయ్య ప్రకాష్ మొగులప్ప రంజిత్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు సీనియర్ నాయకులు సుభాష్ గౌడ్ యం డి ఏ రాజ్ పాషా బొగ్దాద్ సిజ్జు షాన్ వాజ్ ముజ్జు నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి కృషి...

## బిజెపి మండల కొండ ఆంజనేయులు ముదిరాజ్




**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 03):**
పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని బిజెపి మండల ఉపాధ్యక్షులు కొండ ఆంజనేయులు ముదిరాజ్ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని చెల్లాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు మహారాజ్ చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో పర్వతపురం వెంకటయ్య, చెల్లాపూర్ బీజేపీ బూత్ అధ్యక్షులు గంగపురం రామక్రిష్ణ, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం ఆనంద్ కుమార్, మరియు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల్లో ఆనందం నింపుతున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం

- సొంతింటి కల నేరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి, ఎమ్మెల్యే , ఏఎమ్‌సి మాజీ చైర్మన్‌లకు చేతులెత్తి మొక్కుతున్న లబ్ధిదారులు
- దశాబ్ధకాలంగా సరైన నివాసాలు లేక ప్రభుత్వ ఇండ్ల మంజూరుకై పడిగాపుల్లో నిరుపేదలు
- ఎమ్మెల్యే కసిరెడ్డి, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి సహకారంతో కొల్కులపల్లికి మొదటి విడతగా **39**ఇండ్లు మంజూరు
- నిర్మాణాలు ప్రారంభించిన **37**మందిలో **5**మందికి రూ. లక్ష చొప్పున బేస్‌మెంటు బిల్లు విడుదల
- మేజర్‌న్యూస్‌తో ముఖాముఖిలో ఆనందం వ్యక్తం చేసిన కొల్కులపల్లి ఇందిరమ్మ లబ్ధిదారులు







మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 03):పూరిగుడిసెలు, పెంకుటిళ్ళు, మట్టి మిద్దెల్లో కాపురాలుంటున్న నిరుపేదలందరికి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేస్తూ వారి కుటుంబాల్లో ఆనందాన్ని నింపుతున్నది. వర్తమానంలో ఇంటి నిర్మాణ వస్తుసామాగ్రి ధరలకు అనుగుణంగా గతంలో ఏ ప్రభుత్వం అమలుచేయని విధంగా ఒక్కో ఇందిరమ్మ ఇంటికి 5లక్షల రూపాయలు మంజూరుచేస్తూ పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నది. ఈ మేరకు గతకొంత కాలంగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకున్నవారికి ప్రభుత్వం ద్వారా బిల్లులు అందడం లేదన్న అపోహలు, ప్రచారం నేపథ్యంలో గురువారం మేజర్‌న్యూస్ మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను కలిసి వివరాలు తెలుసుకోగా లబ్ధిదారులైన పేదలు తమకు బేస్‌మెంట్ బిల్లులు లక్ష రూపాయల చొప్పున బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యాయని, తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలుపుతూ చేతులెత్తి మొక్కారు. ఈ సందర్భంగా ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, పంచాయతి కార్యదర్శి నవీన్, గ్రామ కాంగ్రెస్ నాయకులతో కలిసి గ్రామంలోని కొందరు లబ్ధిదారులను మేజర్‌న్యూస్ పలుకరించగా ఈ విధంగా స్పందించారు.

## పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేయిస్తాం



**భట్టు అనురాధ కిషన్‌రెడ్డి**
**– మాజీ సర్పంచ్, ఏఎమ్‌సి మాజీ చైర్మన్‌లు**

అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేయించి కొల్కుల పల్లిని పూరిగుడిసెలు లేని గ్రామ పంచాయతిగా తీర్చిదిద్దేందుకు శాయశక్తులా కృషిచేస్తున్నాము. ఇప్పటికే కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో కాంగ్రెస్ ప్రభుత్వం కొల్కులపల్లి గ్రామానికి మొదటివిడతగా 39 ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేయగా వాటిలో 37మంది లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు చేపట్టగా 10మంది లబ్ధిదారుల్లో ఇప్పటికే 5మందికి మొదటి బిల్లు లక్షరూపాయల చొప్పున ప్రభుత్వం మంజూరుచేసింది. ఇందిరమ్మ ఇండ్లకు ప్రభుత్వం ద్వారా బిల్లులు మంజూరు కావడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు గిట్టనివారు ప్రజల్లో ప్రచారంలో వాస్తవం లేదు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు అలాంటి వారి మాటలు నమ్మకుండ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఇల్లు నిర్మించుకొని పురోగతిని బట్టి 5లక్షల రూపాయల బిల్లులు పొందాలి.

## సొంతింటి కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వ మేలు మరువలేం



**పుల్లెమల్ల వెంకటయ్య – కొల్కులపల్లి**

కొల్కులపల్లిలో ఇల్లు నిర్మించుకోవడానికి సొంతస్థలం గాని ఇల్లు గాని లేకపోవడంతో ఉపాధి కొరకు పిల్లాపాపలతో కలిసి హైద్రాబాద్ వెళ్ళి కిరాయి ఇంట్లో ఉంటున్న మాకు కిషన్‌రెడ్డి సార్ చొరవతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరుచేసింది. దీంతో బంధువులు, తెలిసినవారి వద్ద అప్పులు తెచ్చి ఇంటినిర్మాణానికి సరిపడా స్థలం కొనుగోలు చేసి ప్రభుత్వం మంజూరుచేసిన ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటున్నాము. బేస్‌మెంట్ నిర్మాణం పూర్తిచేసుకున్న మాకు మొన్ననే లక్ష రూపాయల బిల్లు వచ్చింది. నెలలోపే ఇంటి నిర్మాణం పూర్తిచేసుకుంటాం. మాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరుచేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, కిషన్‌రెడ్డి సార్ మేలు ఎన్నటికి మరువలేం.

## పూరిగుడిసెలో వుండే మాకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ఆదుకున్నారు



**జింకల లక్ష్మమ్మ – కొల్కులపల్లి**

ఆర్థిక ఇబ్బందుల మూలంగా పక్కా ఇల్లు నిర్మించుకోలేక ఏండ్ల కాలంగా పూరిగుడిసెలో నివాసముంటున్న మా ఇబ్బందులు గుర్తించి మా కిషన్‌రెడ్డి సారు ఇందిరమ్మ ఇల్లు మంజూరుచేయించారు. బేస్‌మెంట్ కట్టుకున్న మాకు మొన్ననే మొదటి బిల్లు లక్ష రూపాయలు నా బ్యాంకు ఖాతాలో జమ అయ్యాయి. మాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరుచేసి ఆదుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి, కిషన్‌రెడ్డి సారు మేలు ఎన్నటికి మరువలేము.

## కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో సొంతింటి కల నెరవేరుతోంది

**జెనిగెల కృష్ణయ్యయాదవ్ – కొల్కులపల్లి**



రేకుల కప్పు, మట్టిమిద్దెలో నివాసంలో ఉండే మేము గత పదేండ్ల కాలంగా ప్రభుత్వం ద్వారా ఇల్లు మంజూరవుతుందని ఎదురుచూశాము. అదిగో.. ఇదిగో అంటూ కాలం గడిపారే తప్పా మాకు ఎలాంటి ఇల్లు మంజూరుకాకపోవడంతో మా కుటుంబం ప్రభుత్వ ఇండ్లపై ఆశలు వదులుకొని ఇబ్బందుల మధ్యనే కాపురం ఉన్నాము. కాని మా ఇబ్బందులు గుర్తించి కిషన్‌రెడ్డిసార్ మాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరుచేయించారు. ఇప్పటికే బేస్‌మెంట్ బిల్లు లక్ష రూపాయలు నా భార్య జెనిగెల లక్ష్మిదేవి బ్యాంకు ఖాతాలో జమఅయ్యాయి. తొందరలోనే ఇంటి నిర్మాణం పూర్తిచేసి నెలలోపే గృహప్రవేశం చేస్తాం.

## మా ఇంటికి బేస్‌మెంట్ బిల్లు లక్ష రూపాయలు మంజూయ్యాయి



**పిట్టల అచ్చమ్మ – కొల్కులపల్లి**

నేను, నా ముగ్గురు కుమారులం కట్టె కప్పు మట్టిమిద్దెలో నివాసముంటుండగా కిషన్‌రెడ్డి సారు మాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించారు. బేస్‌మెంట్ కట్టుకుని స్లాబ్ వేసుకున్న మాకు ఇప్పటికే లక్ష రూపాయల బిల్లు వచ్చింది. నెలలోపే ఇంటి నిర్మాణం పూర్తిచేసుకుంటాం. మా కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరుచేసిన సర్కారోళ్ళకు, కిషన్‌రెడ్డి సారుకు రుణపడి వుంటాం.

# ఎమ్మెల్యేలు స్థాయి మరచి మాట్లాడుతున్నారు

- టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు
- ప్రజాప్రతినిధుల వ్యవహారంపై గవర్నర్‌కు లేఖ



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (జులై 03) : ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొడుతూ, ముఖ్యమంత్రులను దూషిస్తూ కొందరు ఎమ్మెల్యేలు సంస్కారం లేకుండా స్థాయి మరచి మాట్లాడుతున్నారని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు మండిపడ్డారు. గురువారం ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో కోవర్టులు ఉన్నారని వారికి విద్యుత్, నాలా కనక్షన్లు కట్ చేయాలని వాఖ్యానించడాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. అదే తరహాలో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి ఇరు రాష్ట్రాల ముఖ్య మంత్రులను, మీడియా సంస్థలను ఉద్దేశించి మాట్లాడిన తీరు సరికాదన్నారు. రాష్ట్ర విభజన తరువాత ఇలాంటి వారు ప్రాంతీయ విద్వేశాలను రెచ్చగొడుతున్నారని ఇదెక్కడి సంస్కారమని ప్రశ్నించారు. ఆంధ్ర ప్రాంతం అని మాట్లాడుతున్న ఎమ్మెల్యేలు వారి తల్లులు, భార్యలు అక్కడి ప్రాంతానికి చెందినవారేనని మరచిపోవద్దన్నారు. నిజాం పాలన తరువాత పింగళి వెంకయ్య లాంటి మహనీయులు, ప్రజా ప్రతినిధులు అధికారులతో ప్రభుత్వం ఎలా ఉండాలో నేర్పించారని అన్నారు. ప్రస్తుతం చట్టాలు చేసే ప్రజా ప్రతినిధులే హద్దులు మీరి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. రాజ్యాంగం అందించిన ప్రజాస్వామ్యాన్ని, చట్టాలను ప్రజాప్రతినిధులే దుర్వినియోగం చేయడం శోచనీయమన్నారు. అనేక కులాలు, మతాలు, ప్రాంతాలతో కలిసి ఉన్న మనదేశంలో గౌరవ పదవుల్లో ఉన్న ఎమ్మెల్యేలు ఇలా విచక్షణారహితంగా మాట్లాడటం సరికాదన్నారు. ప్రజాస్వామ్యానికి విరుద్ధమైన విధానాలతో ఎదుటి వారిని గాయపరిచే విదంగా వ్యవహరిస్తున్న ప్రజాప్రతినిదులపై సరైన రీతిలో స్పందించాలని గవర్నర్‌కు లేఖ రాసినట్లు ఆయన తెలిపారు.

## సీజీఆర్ ఆధ్వర్యంలో ఆదర్శ పాఠశాలలో మౌలిక వసతుల ఏర్పాటు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూలై 03): సీజీఆర్ సంస్థ ఆధ్వర్యంలోతెలంగాణ ఆదర్శ పాఠశాల ఆవరణలో మౌళిక వసతులు ఏర్పాటు చేస్తున్నామని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ విష్ణుప్రియ అన్నారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యూకేషన్, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ పర్యావరణ సంస్థ సంయుకగా నిర్వహిస్తున్న (ఎఫ్) యంగ్ ఎర్త్ అండర్ ప్రోగ్రాంలో భాగంగా గురువారం మండలంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో సీజీఆర్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ రజినికాంత్ ఆధ్వర్యంలో రెయిన్ వాటర్ హార్వెసిటంగ్ ఫిట్ , ఔషధ మొక్కల పెంపకం కొరకు స్థలాన్ని సిద్దం చేశారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ... సీజీఆర్ సంస్థ తరపున పాఠశాలలో ఇంకుడు గుంతలు ఏర్పాటుతో పాటు, ఔషధ మొక్కలు, గార్డెన్ అభివృద్ధి చేస్తున్నామని దీనితో విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఇంకుడు గుంతలతో భూగర్భ జలాలు పెరుగుతాయని పేర్కొన్నారు. ఔషధ మొక్కల వలన మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చన్నారు. కార్యక్రమంలో మెంటర్ టీచర్లు పుష్పలత, గురు రాజ రెడ్డి, ఎర్త్ లీడర్ హని ప్రియా, మధీహ, విజయ దుర్గ, తేజస్వీని, తరుణి, మాధవి, శ్రీకర్, హాసిని, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

**జిల్లా నోడల్ అధికారి శంకర్ నాయక్**



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జూన్ 03)ః మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా నోడల్ అధికారి శంకర్ నాయక్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శంకర్ నాయక్ మాట్లాడుతూ...కళాశాల అభివృద్ధికి, విద్యార్థులకు అవసరమయ్యే అన్ని వసతులను కల్పించడానికి సిద్ధంగా ఉన్నాన్నాము అని, విద్యార్థులు బాగా చదివి ఉన్నత ఫలితాలు సాధించాలన్నారు. ఇప్పటికే 12మంది అధ్యాపకులను నియమించడం జరిగిందని అన్నారు.విద్యార్థులకు విద్యతో పాటుగా, ఆటపాటల్లో కూడా శిక్షణ ఇవ్వాలని అధ్యాపకులకు సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన తెలంగాణ డిగ్రీ కళాశాలల సంయుక్త కార్యదర్శి జెడి డా. రాజేందర్ సింగ్ మాట్లాడుతూ, ప్రభుత్వ కళాశాలలే ఉన్నత విజయాలకు నిలయాలని, ప్రభుత్వ కళాశాలలో చదివే వారు ఉన్నత విజయాలను సాధించాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. పట్టుదల, క్రమశిక్షణ, సమయపాలన ఉంటే సాధించలేనిది ఏది లేదు అన్నారు. ఉన్నతమైన భవిష్యత్తుకు చదువే బలమైన ఆయుధమని పేర్కొన్నారు. ప్రభుత్వం దౌల్తాబాద్ మండలంలో జూనియర్ కళాశాల మంజూరు చేసి, అనుభవజ్ఞులైన 12 మంది అధ్యాపకులను నియమించడం దౌల్తాబాద్ మండలం అదృష్టమన్నారు. కావున స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తల్లిదండ్రులు తమ పిల్లలను మన కళాశాలలోనే చేర్పించవలసిందిగా సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల దౌలతాబాద్ లో ఎంపీసీ, బైపీసి, సిఇసి, హెచ్ఇసి గ్రూపులకు సంబంధించి ఇంగ్లీష్ మరియు తెలుగు మీడియం కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. విద్యార్థులకు, కళాశాలకు అవసరమైనప్పుడు తనవంతు సహాయం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ డిగ్రీ కళాశాలల సంయుక్త కార్యదర్శి డా.రాజేందర్ సింగ్ ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి శంకర్ నాయక్ దౌల్తాబాద్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీహరిరెడ్డి.రిటైర్డ్ ఏంఈఓ బాబుసింగ్ రిటైర్డ్ హెడ్మాస్టర్ ప్రభాకర్ సార్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలకు మధ్యాహ్న భోజన సామాగ్రి పంపిణీ

**▸▸ పాఠశాలల అభివృద్ధిలో తల్లిదండ్రుల కీలక పాత్ర ▸▸ ఎంఈఓ సాయిరెడ్డి**



**పూడూర్ మేజర్ న్యూస్ (జులై 03)**ః ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు, మౌలిక వసతులు ఉంటాయని మండల విద్యాధికారి సాయి రెడ్డి పేర్కొన్నారు.గురువారం మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలకు మధ్యాహ్న భోజనానికి సంబంధి సామాగ్రిని పలు పాఠశాలలకు విద్యాధికారి సాయిరెడ్డి చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో ఈ సంవత్సరం విద్యార్థుల సంఖ్య పెరగడం జరిగిందని,ఇందుకు ప్రజలకు ప్రభుత్వ పాఠశాలపై నమ్మకం పెరిగిందని తెలిపారు. విద్యాశాఖ పునః ప్రారంభానికి ముందే ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు నోట్ పుస్తకాలు అందించడం జరిగిందని తెలిపారు.మధ్యాహ్న భోజన వడ్డించుటకు విద్యార్థులకు సరిపడే వంట సామాగ్రిని అందించడం జరిగిందన్నారు. పాఠశాలలో మౌళిక సదుపాయాల కల్పనలో భాగంగా పాఠశాలలకు అవసరమగు అదనపు సమాచారం సేకరించడం జరిగిందని అన్నారు. మండలంలోని ఉపాధ్యాయులందరు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. వేసవి కాలంలో ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని అట్టి నైపుణ్యాలను తరగదులలో అందించగలరని తెలిపారు.విదిగా తల్లిదండ్రులు సమావేశాలు నిర్వహించి వారిని పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములను చెయాలని కోరారు.కార్యక్రమాలంలో ప్రధానోపాధ్యాయులు మధు,ఖాజా మోహినుద్దిన్, నర్సింహారెడ్డి, నవీన్ రెడ్డి, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్ రాఘవేందర్, సీఆర్పి గాలయ్య, మోహన్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సవరణ పకడ్బందీగా చేపట్టాలి

**▸▸ అర్హులైన వారందరికీ ఓటు హక్కు కల్పించాలి**

**▸▸ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్**




బీఎల్‌వోలకు సూచనలు చేస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

**కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 3) :** ఓటరు జాబితా సవరణలో తప్పులు లేకుండా పకడ్బందీగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ సూచించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం గురువారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బీఎల్‌వోలకు నిర్వహించిన శిక్షణలో ఆయన పాల్గొని మాట్లాడారు. బూత్ లెవల్ అధికారులు క్షేత్రస్థాయిలో ప్రతీ ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాల పరిశీలనతో మార్పులు, చేర్పులపై జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఫారం-6, 7, 8 పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఓటరు జాబితాలో అవసరమైతే పాత ఫోటోలు తొలగించి ఓటర్లకు సంబంధించిన నూతన ఫోటోలు అప్‌లోడ్ చేయాలన్నారు. పేర్లలో తప్పులను సవరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పారం-6 ద్వారా నూతన ఓటర్ల నమోదు చేయాలని, కుటుంబ సభ్యులందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ తహసీల్దార్ బి.విజయ్‌కుమార్, బూత్ లెవల్ అధికారులు, అసెంబ్లీ లెవల్ మాస్టర్ ట్రైనర్స్ పాల్గొన్నారు.

## రాంచందర్‌రావును కలిసిన నాగారం బీజేపీ నేతలు

**నూతన అధ్యక్షుడిగా బాధ్యతల స్వీకరణకు శుభాకాంక్షలు**



బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావును కలిసి శుభాకాంక్షలు తెలిపిన నాగారం నేతలు

**కీసర,మేజర్ న్యూస్ (జూలై 3):**తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన రాంచందర్‌రావును గురువారం నాగారం బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు నాగరాజు,రూరల్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు లక్ష్మి వేణు గోపాల్, మాజీ జెడ్పిటిసి సురేష్, శ్యాంసుందర్, మాజీ కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, రవీందర్ రెడ్డి, అకాల సురేష్, ముద్రగణం శ్రీనివాస్ యాదవ్, కొడిమాల కొండల్ రెడ్డి, నరేష్, వెంకటేశ్వరరావు, వేణు తదితరులు పాల్గొన్నారు.మహిళా మోర్చా తరఫున జ్యోతి పాండే, కృష్ణవేణి, ఇతర మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జై బాపు జై భీమ్ జై సంవిధాన్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**టిపిసిసి ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి**



**శామీర్ పేట,మేజర్ న్యూస్ (జులై 03):** నేడు ఎల్బీ స్టేడియంలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగే జై బాబు, జై భీమ్, జై సంవిధాన్ బహిరంగ సభను విజయవంతం చేయాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి కోరారు.

**ఈ సందర్భంగా మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ....**

ఉమ్మడి శామీర్ పేట మండలం నుంచి మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ కమిటీ సభ్యులు పాల్గొని సభను విజయవంతం చేయాలని అన్నారు.

## నేడే... దొడ్డి కొమురయ్య వర్ధంతి సభ

**కలెక్టర్ కార్యాలయంలో బీసీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహణ**

**జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఝాన్సీ రాణి**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్( జూలై 3):** బీసీల కోసం జీవితాంతం పాటుపడ్డ దొడ్డి కొమురయ్య వర్ధంతి సభను జూలై 4న(నేడు) నిర్వహించనున్నట్టు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి టి.ఝాన్సి రాణి తెలిపారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం మీటింగ్ హాల్‌లో ఈ కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రజా ప్రతినిధులు, కురుమ సంఘాల నేతలు, బీసీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు హాజరుకావాలని ఆమె కోరారు. గతంలోనూ బీసీ ఉద్యమాల్లో కీలకంగా పనిచేసిన కొమురయ్య సేవలకు నివాళులర్పించేందుకు జిల్లా స్థాయిలో ఈ సభ నిర్వహిస్తున్నట్టు ఆమె వివరించారు.

## సీఎం సహాయనిధి చెక్కును అందజేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బోడి వెంకట్ రెడ్డి



**దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జూన్ 03)**ః పేదల ఆరోగ్యానికి సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బోడి వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం దౌల్తాబాద్ మండలంలోని ఈర్లపల్లి గ్రామానికి చెందిన నాయికోటి.సాయిలుకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 48000 రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బోడి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.... నిరుపేదలకు సీఎం సహాయ నిధి ఒక గొప్ప వరం లాంటిదని, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పేదలు ఆరోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నప్పుడు వారికి అయ్యే ఖర్చు ను సీఎం సహాయ నిధి ద్వారా అందించడం పేదల పాలిట వరం లాంటిది అన్నారు.

## సెట్ బ్యాక్ లేకుండా నిర్మిస్తున్న నిర్మాణాన్ని ఆపాలి



కమిషనర్ చంద్రశేఖర్‌కు వినతి పత్రం అందజేస్తున్న శ్రీనివాస్ రెడ్డి

శామీర్‌పేట,మేజర్ న్యూస్ (జూలై 03) : సెట్‌బ్యాక్ లేకుండా నిర్మాణాలను అరిట్టాలని అలియాబాద్ గ్రామస్తుడు బి.శ్రీనివాస్‌రెడ్డి కోరారు. ఈ మేరకు అలియాబాద్ మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ ను కార్యాలయంలో గురువారం కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... అలియాబాద్ పురపాలక సంఘం లాల్‌గడి మలక్‌పేట గ్రామ పరిధిలోని 641 సర్వే నెంబర్‌లో నిర్మిస్తున్న భవనం అనుమతులు ఉన్నాయా లేవా అనుమతులు ఉన్నట్లైతే రోడ్డుకు, పక్కన స్థలాల వారికి సెట్ బ్యాక్ ఏమైనా ఉన్నాయా అంటు వినతి పత్రంలో కోరారు. రోడ్డుకు నిర్మాణ స్థలానికి మధ్యలో తనకు చెందిన సుమారు 80 గజాల మేర స్థలం తనది ఉన్నదని ఆ స్థలాన్ని కాపాడి సెల్‌బ్యాక్ లేకుండా నిర్మిస్తున్న నిర్మాణాలను అడ్డుకోవాలని కోరారు.

# అన్ని శాఖల అధికారుల సమన్వయంతోనే అభివృద్ధి సాధ్యం మండల ప్రత్యేక అధికారిని శోభారాణి






ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జులై0 3) : అన్ని శాఖల అధికారుల సమన్వయంతోనే మండల అభివృద్ధి సాధ్యమని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించి, తొమ్మిది ప్రణాళికలతో ముందుకు సాగాలని మండల ప్రత్యేక అధికారిని శోభ రాణి తెలిపారు. గురువారం మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల స్పెషల్ ఆఫీసర్ శోభారాణి ఆధ్వర్యంలో పంచాయతీ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ 2025, స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామిణ అంశంపై ఏర్పాటు చేసిన సమావేశంలో అన్ని శాఖల అధికారులకు అవగాహన కార్యక్రమం చేపట్టినట్లు ఆమె వివరించారు. నేషనల్ పంచాయతీ అవార్డ్స్ లో భాగంగా మండలంలో ఉన్న 13 గ్రామపంచాయతీలు తొమ్మిది రకాల ప్రణాళికల మీద అన్ని శాఖల అధికారులు సిబ్బంది ఎలా పని చేయాలి, ఎలా డేటా సేకరించాలి, ఎలా డేటా ప్రెసెంట్ చేయాలి అనే దానిపై సమావేశంలో అవగాహన కల్పించినట్లు మండల ఎంపీడీవో కుసుమ మాధురి తెలిపారు. ఇందులో భాగంగా 1. పేదరికం లేని మెరుగైన జీవనోపాధి, 2. ఆరోగ్యవంతమైన పంచాయితీ, మంచి పారిశుధ్యం త్రాగునీరు సమగ్ర ఆరోగ్య సేవలు పౌష్టికాహారం మొదలగునవి 3. పిల్లల స్నేహపూర్వక పంచాయతీ 4. నీరు తగినంతగా ఉన్న పంచాయతీ 5. స్వచ్ఛమైన పచ్చని పంచాయతీ 6. తగినంత మౌలిక వసతులు కలిగిన పంచాయతీ 7. సామాజికంగా న్యాయమైన సురక్షితమైన పంచాయితీ 8. సుపరిపాలన పంచాయతీ 9. మహిళా స్నేహపూర్వక పంచాయతీ.. వీటన్నిటిపై వివిధ శాఖల సమన్వయంతో పంచాయతీ కార్యదర్శుల విధులపై అవగాహన కల్పించారు. ఆమనగల్ మండలంలో ఉన్న 13 గ్రామపంచాయతీలు 80% కు మించి మార్క్స్ అచీవ్ చేసి బెస్ట్ పంచాయతీ అవార్డుకి ఎంపిక అయ్యే లక్ష్యాన్ని సాధించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వినోద, ఏపీఓ మాధవరెడ్డి, అగ్రికల్చర్ ఆఫీసర్ శ్రీనివాస్ గౌడ్, వైద్యాధికారిని మంజుల, ఏ హెచ్ ఓ తిరుపతయ్య, అంగన్వాడి సూపర్వైజర్స్, స్కూల్ టీచర్ సంతోష, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, అన్ని గ్రామాల టెక్నికల్ అసిస్టెంట్స్, ఫీల్డ్ అసిస్టెంట్స్, మండల పంచాయతీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# ఘనంగా జగన్నాథ స్వామి రథయాత్ర...



మణికొండ, మేజర్ న్యూస్ (జూలై 3): మణికొండ మున్సిపల్‌లో భక్తి కుటీర్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ జగన్నాధ స్వామి రథయాత్ర మహోత్సవం నిర్వహించగా ముఖ్య అతిథిగా మున్సిపల్ మాజీ చైర్మన్ కస్తూరి న రేందర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి రథయాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు జితేందర్, కార్యనిర్వహక అధ్యక్షులు కిరణ్‌కుమార్, మాజీ కౌన్సిలర్ పురుషోత్తం, సినియర్ నాయకులు ముత్యాలు, ప్రభావతి, శ్రీనివాస్, శ్రీపతి, భక్తి కుటీర్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజా ప్రతినిధులు సమ్మేళనం విజయవంతం చేద్దాం..



మణికొండ, మేజర్ న్యూస్ (జూలై 3): నేడు ప్రజా ప్రతినిధులు సమ్మేళనం విజయవంతం చేద్దాం అని కాంగ్రేస్ నాయకులు రామక్రిష్ణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు హైదరాబాద్ ఎల్.బి.స్టేడియంలో నిర్వహించే ప్రజా ప్రతినిధులు సమ్మేళనం లో ఎఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే పాల్గొని ప్రసంగిస్తారని అన్నారు. దీంతో ప్రతి ఒక్క కార్యకర్తలో నూతన ఉత్సాహం నిండుతుందని అన్నారు. వ్యూహాత్మక ప్రణాళికలు రూపోందించేందుకు ఇది మంచి వేదికగా మారుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుల ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్



గండిపేట్, మేజర్ న్యూస్( జులై 03)రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకుల సమీక్ష సమావేశాన్ని గురువారం తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ఎల్బీ స్టేడియంలో జరగబోయే కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుల సమ్మేళనం కార్యక్రమానికి ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జునఖర్గే ముఖ్యఅతిథిగా పాల్గొనబోతున్నారు అని తెలిపారు. . ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని ఈ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు ,మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు మరియు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లింగందనలో ఆలయ నిర్మాణానికి విరాళం



కేశంపేట, మేజర్‌న్యూస్ (జులై 03): మండల పరిధిలోని లింగందన గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పోషమ్మగుడి ఆలయానికి దాతల విరాళాల వెల్లువ కొనసాగుతుంది. గురువారం లింగందన గ్రామస్థుల కోరిక మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు బండెల రాజేందర్ రెడ్డి రు.1 లక్ష నూట పదహారు రూపాయలను విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు లక్ష్మినర్సింహ్మారెడ్డి, నాగిళ్ళ చిన్న రామస్వామి, కృష్ణయ్య, జంగయ్య, కృష్ణ, సురేందర్, రాములు, వినయ్, ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ మ్యాన్ హోల్స్ పైకప్పుకు శాశ్వత పరిష్కారం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జులై 03):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో డ్రైనేజీ మ్యాన్ హోల్స్ పైకప్పు నిర్మాణానికి శాశ్వత పరిష్కారం చేపట్టినట్టు మాజీ కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణ తెలిపారు. శ్రీరామ కాలనీ బస్ స్టాప్, బృందావన కాలనీలో డ్రైనేజీ మ్యాన్ హోల్ పై కప్పు లేక స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయంపై స్థానిక ప్రజలు మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణకు ఫిర్యాదు చేయడంతో స్పందించిన ఆయన మున్సిపల్ అధికారులతో మాట్లాడి, గురువారం మున్సిపల్ సిబ్బందితో శ్రీరామ కాలనీలోని పలు ప్రాంతాలలో డ్రైనేజీ మ్యాన్ హోల్స్ పైకప్పుల నిర్మాణానికి శాశ్వత పరిష్కారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఇటీవలే నూతన రోడ్లు వేయడం జరిగిందని, వాటి దృష్ట్యా డ్రైనేజీ మ్యాన్ హోల్స్ నిర్మాణం కూడా చేపట్టామని అన్నారు. కాలనీలో పరిశ్రమలు ఉన్నందున మ్యాన్ హోల్స్ మూతలు తెగిపోవడానికి భారీ వాహనాలే కారణం కావచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య విభాగం సూపర్వైజర్ బి కుమార్, మున్సిపల్ సిబ్బంది, స్థానికులు ఉన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే సబితా రెడ్డి

## నిర్లక్ష్యం వహించిన కాంట్రాక్టులపై చర్యలు తీసుకోవాలి



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 03): బడంగ్ పేట్ కార్పొరేషన్లో పలు శాఖల అధికారులు కాంట్రాక్టులతో సమీక్ష సమావేశం స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నాదర్గుల్, కుర్మల్ గూడ గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై పెండింగ్లో ఉన్న పనులపై కార్పొరేషన్ వివిధ శాఖల అధికారులతో కాంట్రాక్ట్ లు, కార్పొరేషన్ కమిషనర్ సరస్వతి కార్పొరేషన్ కార్యాలయం నందు మాజీ మంత్రి నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ముఖ్యంగా గాంధీనగర్ నుండి నాదర్గుల్ వెళ్లే మెయిన్ రోడ్డు నిర్మాణానికి అంతరాయంగా ఉన్న విద్యుత్ స్తంభాలు చెట్లను నాలుగు రోజుల్లో తొలగించాలని అధికారులకు ఆదేశాలు సూచించారు. అదేవిధంగా రోడ్డు పనులు వారం రోజుల్లో ప్రారంభించాలని విద్యుత్తు, ఫారెస్ట్ అధికారులను కాంట్రాక్టర్ లకు ఆదేశించారు. కుర్మల్ గూడ జెఎన్ఆర్ఎం అపార్ట్మెంట్ వాసులకు తాగడానికి మంచినీరు అందించాలని హెచ్ ఎం డబ్ల్యు ఎస్ అధికారులను ఆదేశించారు. పలు అభివృద్ధి పనుల టెండర్లు పూర్తయిన ఇప్పటికీ ప్రారంభం కాని పరిస్థితి పై ఆరా తీయగా కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణమైందని, తెలిసి స్పష్టమైనది నిర్లక్ష్యం వహించిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని అవసరమైతే కాంట్రాక్ట్ రద్దు చేసి కొత్త కాంట్రాక్టు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు ఎదుర్కొంటున్న అసౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని టెండర్ల ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి పెండింగ్ పనులను వెంటనే ప్రారంభించాలని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సరస్వతి, ఇరిగేషన్,ఎలక్ట్రిసిటీ ఫారెస్ట్ అధికారులు, కార్పొరేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకోండి

- ప్రజా అవసరాలకు భూముల వినియోగమే లక్ష్యం కావాలి
- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి
- కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరికి వినతిపత్రం అందజేత



మల్కాజిగిరి అసెంబ్లీ ప్రజా ప్రతినిధులు, నేతలతో కలిసి ఎమ్మెల్యే మర్రి వినతిపత్రం అందజేత

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూలై 3):** మేడ్చల్ జిల్లాలోని మల్కాజ్గిరి నియోజకవర్గంలో ప్రభుత్వ భూములను కబ్జాల నుంచి కాపాడి, ప్రజా అవసరాలకు అనుగుణంగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరిని కోరారు. గురువారం మేడ్చల్ కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆయన, అభివృద్ధి పనులు, భూసంబంధిత సమస్యలపై సవివరంగా చర్చించారు. కార్పొరేటర్లు, కాలనీ%-%బస్తీ వాసులతో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వ భూములు విచక్షణా రహితంగా కబ్జా అవుతుండటంపై ఆవేదన వ్యక్తం చేశారు. అర్బన్ హెల్త్ సెంటర్లు, లైబ్రరీలు, నవోదయ స్కూల్, డిగ్రీ కాలేజ్, సబ్ స్టేషన్ల నిర్మాణాలకు అవసరమైన స్థలాలను కేటాయించాలని సూచించారు. ఉల్సీ భూముల సమస్యలు, భూధాన్ భూముల వినియోగానికి సంబంధించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. అల్వాల్ జొన్నబండలో ప్రజలు కొనుగోలు చేసిన ఫ్లాట్లను కబ్జా చేసి, రాక్‌ల్యాండ్ ఎవెన్యూ పేరుతో అపార్ట్‌మెంట్‌లు నిర్మిస్తున్నారని పేర్కొన్నారు. మచ్చబొల్లారం హిందూ స్మశాన వాటికను అన్యాక్రాంతం చేస్తున్నారని, అధికారులు స్పందించడంలేదని విమర్శించారు. సర్వే నెం.844లో దాదాపు 55 ఎకరాల స్థలం కబ్జాకు గురవుతుందని, అటువంటి స్థలాల్లో ప్రజలకు ఉపయోగపడే స్థాపనలను ఏర్పాటు చేయాలని కోరారు. మౌలాలిలో వోక్స్ బోర్డు భూములపై రిజిస్ట్రేషన్లు జరగేలా చర్యలు తీసుకోవాలని, భరత్ నగర్ బస్తీలో దవాఖాన ఏర్పాటు చేయాలని, మచ్చబొల్లారం సర్వే నెం.91లో దేవాదాయ శాఖ భూమిని లీజ్‌కు ఇవ్వకుండా కళ్యాణ మండపం నిర్మించాలని సూచించారు. కౌకూర్ జిల్లా పరిషత్ పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణానికి సంబంధించిన భూ వివాదాన్ని పరిష్కరించాలని వినతి చేశారు.

అల్వాల్, కౌకూర్, మీర్జాలు గ్రామాల్లో మాస్టర్ ప్లాన్ నుంచి కొన్ని సర్వే నెంబర్లను తొలగించాలని, "మన ఊరు%-%మన బడి" పథకం కింద అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న ఎస్డిఎఫ్ పనులను రద్దు చేసి కొత్త ప్రతిపాదనలకు అనుమతులు ఇవ్వాలని ఆయన సూచించారు. ముదిరాజ్ భవనం వద్ద ఉన్న తప్పుదోవ బోర్డును తొలగించాలని, అల్వాల్‌లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ వినతిపత్రంపై కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి సానుకూలంగా స్పందించారు. ప్రజా ప్రయోజనాల పరిరక్షణకు సంబంధిత శాఖలతో సమన్వయం చేసి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, మేకల సునీత, రాము యాదవ్, బీఆర్ఎస్ నాయకులు, బస్తీ వాసులు, మహిళలు, కుల సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



కలెక్టరేట్ ముందు నియోజకవర్గ నేతలతో... ఎమ్మెల్యే మర్రి రాజా శేఖర్ రెడ్డి

# తూంకుంట కమిషనర్‌గా జ్యోతి బాధ్యతల స్వీకరణ

- జిల్లా అదనపు కలెక్టర్లతో మర్యాదపూర్వక భేటీ
- అభివృద్ధిపై అధికారుల సూచనలు

**షామిర్ పేట,మేజర్ న్యూస్(జులై,03):** తూంకుంట పురపాలక సంఘం కమిషనర్‌గా ఎం.ఎన్.ఆర్. జ్యోతి గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మేడ్చల్ కలెక్టరేట్‌లోని సమీకృత జిల్లా అధికారుల సముదాయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాధికా గుప్తా, ఐఏఎస్, అదనపు కలెక్టర్ (రెవిన్యూ) విజేందర్ రెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిశారు. పట్టణ అభివృద్ధి ప్రణాళికలు, పారిశుధ్య సమస్యలు, మౌలిక సదుపాయాల విస్తరణ, ప్రజలకు వేగవంతమైన సేవలందించడం వంటి అంశాలపై అధికారులతో జ్యోతి చర్చించారు. నూతన బాధ్యతల నేపథ్యంలో కార్యాచరణ పథకంపై సమగ్రంగా ఆలోచించాలని కలెక్టర్లు సూచించారు. ప్రజా వినతి పత్రాల పరిష్కారంలో పారదర్శకత, స్పందన వేగం మెరుగుపర్చాలని సూచనలివ్వడమైనది. ఈ సందర్భంగా కమిషనర్ జ్యోతి మాట్లాడుతూ – "ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, అభివృద్ధి దిశగా ముందడుగు వేస్తాను. అధికారుల సహకారంతో సమర్థమైన పాలన అందిస్తాను" అని అన్నారు.



అదనపు కలెక్టర్ రాధిక గుప్తాను కలిసిన.. కమిషనర్ జ్యోతి



అసనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డిని కలిసిన కమిషనర్ జ్యోతి..

# తాండూరు నుండి ఘనుగపూర్‌కు స్పెషల్ సర్వీస్ బస్

- ఆర్టీసీ నుండి మరో ప్యాకేజీ టూర్
- డిపో మేనేజర్ సురేష్ వెల్లడి

**తాండూరు మేజర్ న్యూస్ (జూలై 3)** తాండూరు పట్టణంలోని ఆర్టీసీ డిపో నుండి కర్ణాటక రాష్టంలోని దత్తత్రే య స్వామి నెలకొని ఉన్న ఘనుగపూర్ వరకు అధికారులు ప్రత్యేక బస్ ప్యాకేజి టూర్ సౌకర్యాన్ని కల్పించారు. ఈ నెల 9వ తేదీ గురు పౌర్ణమి సందర్భంగా ఆర్టీసీ ప్యాకేజి టూర్ కు ఏర్పాటు చేశారు ప్రజలు, భక్తుల సౌకర్యర్థం మంచి అవకాశాన్ని కల్పించినట్లు డిపో మేనేజర్ సురేష్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 9వ తేదీన సాయంత్రం ఐదు గంటలకు తాండూరు నుండి బయలు దేరుతుంది అని. తిరిగి మరుసటి రోజు గురువారం సాయంత్రం ఐదు గంటలకు తాండూరు చేరుకుంటుంది అని చెప్పారు ఈ టూర్ ప్యాకేజి కి ఒక్కొక్క వ్యక్తికి ఏడు వందల రూపాయల ఛార్జి వసులు చేయడం జరుగుతుంది అని పేర్కొన్నారు. గతంలో కూడా శ్రీశైలం టెంపుల్ కు ప్రత్యేక టూర్ బస్ కల్పించినట్లు చెప్పారు. పుణ్యక్షేత్రలకు, దైవ దర్శనం కు వెళ్లే వారికి ఈ టూర్ బస్ సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు డిపో మేనేజర్ సురేష్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలి అని ఆయన కోరారు



ఆర్టీసీ ప్యాకేజి టూర్

## ఎన్ఐ మేనేజర్‌గా గోపాల్ సింగ్ బాధ్యతలు స్వీకరణ

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 03):** కుల్కచర్ల ఎస్బీఐ మేనేజర్‌గా గోపాల్ సింగ్ బుధవారం బాధ్యతలు స్వీకరణ ఇక్కడ పనిచేసి మేనేజర్ వినోద్ కుమార్ హైదారాబాద్ బది లిపై వేళ్లారు. వనస్థలివురం బ్యాంకు విధులు నిర్వహించి పై అధికారుల అదేశాల మేరకు బదిలిపై కుల్కచర్ల వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మేనేజర్ గోపాల్ సింగ్ మాట్లాడు తూ.. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు. లోన్స్ తీసుకున్నవారు సకాలంలో చెల్లించి సహకరించాలని సూచించారు.



## పేదల సొంతింటి కల సాకారం



పూడూరు మేజర్ న్యూస్ ( జూలై 03): పేదల సొంతింటి కలను సాకారం చేసి వారి కళ్ళల్లో ఆనందం నింపడానికే ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని డిసిసి ప్రధాన కార్యదర్శి అజీమ్ పటేల్,వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని మన్నెగూడ, దేవనోని గూడా, అంగడిచిట్టంపల్లి తదితర గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగ్ పత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు అందజేస్తామని అన్నారు. ఎమ్మెల్యే సహకారంతో గ్రామాలను అంచలంచలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. గ్రామాల అభివృద్ధిలో అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఖలీల్ ఖాన్,సిరాజ్ పాషా, మహిళా నాయకురాలు బాలమని, లక్ష్మయ్య,ఖాజా పాషా, దేవనోని గూడా గ్రామంలో మాజీ ఉపసర్పంచ్ దశరథ్, నాయకులు చిన్న నారాయణ, పెద్ద నారాయణ,రామచందర్, అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.



## తాండూరు మండలంలో వేరు వేరు సంఘటనల్లో ఇద్దరు మృతి

### గుండె పోటుతో ఒక్కరు, కరెంట్ షాక్‌తో ఒక్కరు



తాండూరు మేజర్ న్యూస్ :(జూలై 3 )తాండూరు నియోజకవర్గం, తాండూరు మండలం లోని రెండు గ్రామాలకు చెందిన ఇద్దరు వ్యక్తులు వేరు వేరు సంఘటనల్లో గురువారం నాడు మృతి చెందారు, తాండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉన్న భగవాన్ కరీం తాండూరు మండలం దస్తగిరి పేట్ గ్రామానికి చెందిన వ్యక్తి. ఈయన అక్క కర్ణాటక రాష్టం గుల్బర్గా లో మృతి చెందడం తో అంత్యక్రియలకు వెళ్లారు అక్కడ గుండె పోటు రావడం తో మృతి చెందారు. మరో వ్యక్తి ముజైదు మండలం లోని ఎల్మకన్య గ్రామసమీపంలో లో గల ఒక్క ఫామ్ హౌస్ లో కరెంట్ రిపేర్ చేస్తుండగా కరెంట్ షాక్‌తో మృతి చెందాడు. కరెంట్ సరఫరా నిలిపి వేయకుండానే కరెంట్ పనిచేయడంతో షాక్ తో మృతి చెందారు. దింతో ఫామ్ హౌస్ యజమాని గోపాల్ పరార్ కావడం తో మృతుని కుటుంబ సభ్యులు పిర్యాదు చేశారు. రెండు కుటుంబాల్లో విషాద షాయాలు నెలకో న్నాయి.

# పర్యావరణ పరిరక్షణ ప్రజలందరి బాధ్యత

**– కేంద్ర మంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి**

నందిగామ, మేజర్‌న్యూస్ (జూలై 03): పర్యావరణ పరిరక్షణ ప్రజలందరి బాధ్యత అని కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి అన్నారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుండి నేటివరకు దేశ వ్యాప్తంగా జరిగిన మైనింగ్‌లలో బొగ్గు తవ్వేసి అలాగే వదిలేసిన 143 మైనింగ్ ప్రాంతాలను అభివృద్ధి పరిచే దిశగా కేంద్రప్రభుత్వం యోచిస్తున్నదని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు నందిగామ మండలం కన్హాశాంతి వనంలో నందిగామ గురువారం కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి, సహచర మంత్రి సతీష్ చంద్ర దుబే ఆధ్వర్యంలో కోల్ మైనింగ్, హార్ట్ ఫుల్‌నెస్ సంయుక్తంగా ఒక ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణతో పాటు, టూరిజం అభివృద్ధి ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం, హార్ట్ ఫుల్ నెస్ వారి నుండి ఈ ఒప్పందాన్ని కుదుర్చుకున్నదని తెలిపారు. మైనింగ్ ప్రాంతాలలో అభివృద్ధితో పాటు అక్కడ నివసించే ప్రజలకు, రైతులకు అవసరమయ్యే వనరుల కల్పనదిశగా సైంటిఫిక్‌గా భూమి సారాన్ని పెంచే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. పర్యావరణంపై ఆసక్తి ప్రజల్లోనే కాకుండా, వివిధ ప్రైవేటు వ్యక్తుల భాగస్వామ్యం కూడా ఉండాలని కిషన్‌రెడ్డి కోరారు. కార్యక్రమంలో హార్ట్ ఫుల్ నెస్ కమిటీ మెంబర్ సంజయ్ సైగల్ మాట్లాడుతూ దేశంలో వివిధ ప్రాంతాల్లో పర్యావరణం పట్ల శ్రద్ధతో కృత్రిమ అడవులను సృష్టించామన్నారు. గతంలో ప్రధాని కన్హాశాంతి వనంలో సందర్శించినప్పుడు కృత్రిమ అడవిని తయారుచేసిన వారిని అభినందించారని, ఇక్కడే కాకుండా కోల్ మైనింగ్ ప్రాంతాల్లో ఈ దిశగా ప్రయత్నాలు చేయమని సూచించారన్నారు. ప్రధాని సూచన మేరకే నేడు ప్రభుత్వంతో ఒప్పందాన్ని కుదుర్చుకున్నామని తెలిపారు. కోల్ మైనింగ్ ప్రాంతాల్లో ఒకటిన్నర సంవత్సరాలలోపు పర్యావరణ అభివృద్ధి, భూసార అభివృద్ధి చేసి చూపుతామని హార్ట్ ఫుల్ నెస్ కమిటీ మెంబర్ సంజయ్ సైగల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులతో పాటు హార్ట్ ఫుల్ నెస్ ప్రతినిధులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి



ఒప్పంద పత్రాలను అందజేస్తున్న హార్ట్ ఫుల్‌నెస్‌సభ్యులు సంజయ్ సైగల్

# ఖర్గే సభకు భారీగా తరలిరావాలి

- **కాంగ్రెస్ కార్యకర్తలకు పట్నం సునీత పిలుపు**
- **జూలై 4న ఎల్‌బీ స్టేడియంలో మల్లికార్జున ఖర్గే ప్రసంగం**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూలై 3):** కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లి ఖార్జున ఖర్గే జూలై 4న నగరంలోని ఎల్‌బీ స్టేడియంలో నిర్వహించనున్న బహిరంగ సభలో ప్రసంగించనున్నారు. నేడు మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమయ్యే ఈ సభకు రాష్ట్రం నలుమూలల నుంచి ముఖ్య నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరవుతా రని పార్టీ వర్గాలు తెలిపాయి. పార్టీ భవిష్యత్ దిశను తీర్చిదిద్దే ఈ సమావేశం లో, గ్రామీణ స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు నాయకత్వం వహిస్తున్న కార్యకర్తలకు స్పష్టమైన మార్గదర్శకత్వం ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఈ సభకు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గానికి చెందిన నేతలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజర కావాలని మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జ్, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ పట్నం సునీత మహేందర్ రెడ్డి గురువారం పిలుపునిచ్చారు. “కాంగ్రెస్ పునరుత్థానంలో ప్రతి కార్యకర్త పాత్ర అమూల్యం. అందరూ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే సందేశాన్ని ప్రత్యక్షంగా వినాలని, ఆవిష్కరించబోయే కార్యాచరణలో భాగస్వాములవ్వాలని” ఆమె సూచించారు.

# కార్డులు సక్రమంగా లేని వాహనాలు సీజ్

## ఆర్టీవో విరేందర్ నాయక్


ఆర్టీవో సీజ్ చేసిన వాహనాలు

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూలై 03):** రికార్డులు సక్రమంగా లేకుండా తిరుగుతున్న 5 వాహనాలను సీజ్ చేసినట్లు ఆర్టీవో విరేందర్ నాయక్ పేర్కొన్నారు. సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌లో ఉంచినట్లు తెలిపారు. గురువారం మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో వాహనాల తనిఖీ కార్యక్రమం నిర్వహించి రికార్డులు సక్రమంగా లేని 1 ట్రాక్టర్, మూడు టాటా ఏసీ గూడ్స్ వెహికిల్, 1 డీసీఎంను వెహికల్స్‌ను సీజ్ చేసినట్లు ఆయన తెలియజేశారు. ఈ వాహనాలకు రూ.లక్ష పది వేలు పైగా అపరాధ రుసుం చెల్లించాల్సి ఉంటుందని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక పోలీసులు, ఆర్టీవో సిబ్బంది పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- ఎమ్మెల్యే కాలే యాదయ్య
- రైతులకు ఉచితంగా కంది విత్తనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూలై 2) :** వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం నియోజకవర్గంలోని డీఏఓ, ఎంపీడీవో, తహసీల్దార్, వ్యవసాయ శాఖ, ఇతర శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా సమస్యలన్ని పరిష్కరించాలని తహసీల్దార్లను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్దిదారులందరు ఇల్లు నిర్మించుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. మొదటి విడతలో ఇందిరమ్మ ఇల్లు రాని వారికి రెండో విడతలో మంజూరయ్యే విధంగా చూడాలని ఎంపీడీవోలను ఆదేశించారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వ్యాధుల నియంత్రణకు అధికారుల ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. పరిసరాలను పరిశుభ్రత పాటిస్తే వ్యాధులను అరికట్టవచ్చాన్నారు. అనంతరం రుణమాఫీ ఎంత మంది రైతులకు వచ్చింది...రుణమాఫీ కానీ రైతులు ఎంత మంది ఉన్నారని, రైతుభరోస పథకం ఇతర అంశాలపై ఆరా తీశారు. ఈసమావేశంలో చేవెళ్ల నియోజకవర్గంలోని ఆయా శాఖల అధికారులు ఉన్నారు.

**రైతులకు ఉచితంగా కంది విత్తనాల పంపిణీ...**

చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం జాతీయ ఆహార భద్రత మిషన్ పథకం కింద రైతులకు ఉచితంగా కంది(మినీకిట్స్)ను పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం తరుపున ఉచితంగా పంపిణీ చేసే విత్తనాలను రైతులకు చేరవేయాలన్నారు. రైతులకు ఏ ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ జట్పీటీసీ మర్పల్లి మాలతిక్రిష్ణారెడ్డి, చేవెళ్ల, ముడిమ్యాల సహకారం సంఘం చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు బి. శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ గిరిదర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జనార్ధన్, నాయకులు పడాల రాములు, రవీందర్, నడిమొల్ల శంకర్, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.




విత్తనాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

# నేడు కొడంగల్‌కు డీజీపీ జితేందర్ రాక

## నూతన పోలీస్‌స్టేషన్‌ల నిర్మాణానికి భూమి పూజ చేయనున్న పోలీసు ఉన్నతాధికారులు


శంకుస్థాపన ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి

కొడంగల్, మేజర్‌న్యూస్ (జూలై 3): రాష్ట్ర డీజీపీ జితేందర్ శుక్రవారం కొడంగల్ కు రానున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూర్ చేసిన రూ. 8 కోట్లకుపైగా నిధులతో కొడంగల్ నియోజకవర్గంలో నూతన పోలీస్‌స్టేషన్‌ల నిర్మాణానికి రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ ఆర్.గురునాథ్‌రెడ్డి, యం.రమేశ్ ఐపీఎస్ మేనేజింగ్ డైరెక్టర్ టీజీపీహెచ్‌సీ, మల్టీజోన్-2 ఇంచార్జ ఐజీ తఫ్సీర్ ఇక్బాల్ తదితరులతో కలిసి శంకుస్థాపనలు చేయనున్నారు. శంకుస్థాపన కార్యక్రమాలకు పోలీసు ఉన్నతాధికారులు రానుండటంతో గురువారం జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి కొడంగల్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో పరిగి డిఎస్పి శ్రినివాస్, సీఐ శ్రీధర్‌రెడ్డి, ఎస్సై జీవీ.సత్యనారాయణతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. కొడంగల్ పోలీసు సర్కిల్ కార్యాలయ భవనం, పోలీస్‌స్టేషన్, దుద్యాల, బొంరాస్‌పేట్ మండల కేంద్రాల్లో నూతన పోలీస్‌స్టేషన్‌ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేయనున్నట్లు కొడంగల్ సీఐ శ్రీధర్‌రెడ్డి తెలిపారు. భూమి పూజ కార్యక్రమంలో పోలీసు ఉన్నతాధికారులతో పాటు జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి తదితరులు హాజరు కానున్నారు.

సూర్య
www.suryaa.com
విలేకరులు కావలెను
ఈ క్రింది ప్రదేశములలో వార్తలు సేకరించుటకు విలేకరులు కావలెను. వార్తా సేకరణలో అనుభవం, వార్తా రచనపై ఆసక్తి, ప్రజా సమస్యలపై అవగాహన, చొరవవున్న యువకులకు ప్రాధాన్యం ఇవ్వబడును.
కావలసిన సెంటర్లు
మేడ్చల్ మండలం, మేడ్చల్ మున్సిపాలిటీ, గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ
ఆసక్తి గల అభ్యర్థులు సంప్రదించవలసిన నెంబర్
9652717123, 9948093110
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

## తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ సేవలు

# ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### పరిగి డిపో మేనేజర్ సుకేందర్ రెడ్డి

**పరిగి, మేజర్ న్యూస్ (జూలై 03):**
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పరిగి డిపో మేనేజర్ సుకేందర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

పరిగి డిపో నుండి ఈనెల 10 గురువారం గురు పౌర్ణమినీ పురస్కరించుకొని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అరుణాచలం క్షేత్రంలో గిరి ప్రదర్శన చేయాలనుకునే పరిసర ప్రాంత ప్రజల సౌకర్యార్థం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ పరిగి డిపో వారు ఒక ప్రత్యేక, అధునాతన సూపర్ లగ్జరీ బస్సు నడపాలని నిర్ణయించిందన్నారు. ఈ బస్సు ఈనెల 08.07.2025 మంగళవారం సాయంత్రం 7 గంటలకు పరిగి నుండి బయలుదేరి తేదీ 09.07.205 న ఆంధ్ర ప్రదేశ్ లోని కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి దర్శనం,వేలూరు శ్రీ



మహాలక్ష్మి అమ్మవారి(గోల్డెన్ టెంపుల్)దర్శనం అనంతరం 10 న అరుణాచలం గిరి ప్రదక్షణ,దర్శనం పూర్తయిన తర్వాత 11 రోజున తిరుగు ప్రయాణంలో శ్రీ జోగులాంబ అమ్మవారి శక్తి పీఠం దర్శనం చేసుకొని 11 సాయంత్రం 4.00 గంటలకు పరిగి చేరుకుంటుంది అని తెలిపారు. టిక్కెట్ ధర ఒక్కొక్కరికి పెద్దలకు 3500, పిల్లలకు 2000 రూపాయలు రిజర్వేషన్ ఛార్జ్ లు ఆధానం గా చెల్లించి టికెట్ బుక్ చేసుకోవాలని పేర్కొన్నారు. అడ్వాన్స్ బుకింగ్, మరిన్ని వివరాలకు 9490215648, 9440313917, 7569065644 సంప్రదించాలని సూచించారు.

# ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణను ఘనంగా నిర్వహిద్దాం

### - చౌడాపూర్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఇ.మొగులయ్య

**చౌడాపూర్,మేజర్ న్యూస్ (జులై 03):**
చౌడాపూర్ మండల కేంద్రంలో సోమవారం రోజు ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణను నిర్వహించడానికి చౌడాపూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాల ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షులు, చౌడాపూర్ మండల ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షుడు మొగుళ్ళ పల్లి మొగులయ్య ఆధ్వర్యంలో గురువారం రోజు సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈ సమావేశా నికి ముఖ్యఅతిథిగా హాజరైన వికారాబాద్ జిల్లా ఎమ్మార్పీఎస్ ఇన్చార్జి గట్టగళ్ళ ప్రశాంత్ మాదిగ మాట్లాడుతూ అణగారిన వర్గాలకు ఆత్మ గౌరవాన్ని తెచ్చింది,సబ్బండ వర్గాల కోసం,వారి హక్కుల కోసం అనునిత్యం పోరాడింది ఎమ్మార్పీఎస్ అని మరోసారి గుర్తు చేస్తూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ ముందుకు సాగుతుం దని అన్నారు. జులై 7న సోమవారం రోజు ప్రతి గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను ప్రతి గ్రామ కమిటీ అధ్యక్షులు ఘనంగా అన్ని గ్రామాలలో నిర్వహించాలని కమిటీ అధ్యక్షులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అంబేద్కర్



యువజన సంఘం అధ్యక్షులు అశోక్,మండల ప్రధాన కార్యదర్శి కుమార్, మొగు లయ్య, గోవర్ధన్,శివకుమర్, యాదయ్య, అనం తయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

# నేర నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదపడతాయి: సీఐ శ్రీనాథ్

**శామీర్ పేట, మేజర్ న్యూస్(జులై 03):**

నేర నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయని శామీర్ పేట సిఐ శ్రీనాథ్ అన్నారు. మూడు చింతలపల్లి పురపాలక సంఘం లక్ష్మాపూర్ గ్రామంలో నిర్వహించిన సామాజిక బాధ్యత, సీసీ కెమెరాల నిర్వహణ కార్యక్రమ స్పందన లో భాగంగా గ్రామంలోని శివాలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఐ శ్రీనాథ్ విచ్చేసి సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనాథ్ మాట్లాడుతూ... నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయని, గ్రామస్తులు అందరూ కలిసి ప్రధాన కూడలి వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సోమిరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ వీరేశం గుప్తా, గ్రామస్తులు బండి జగన్నాథం, మధు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న సీఐ శ్రీనాథ్

# ఇన్సూరెన్స్‌తో ప్రజలకు ఎంతో మేలు..

### శ్రీ సత్య ఫైనాన్స్ పరిగి మేనేజర్ సంతోష్ కుమార్



**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 03):**
వాహనదారులు ఇన్సూరెన్స్ చేసుకోవడం ద్వారా ఎంతో మేలు జరుగుతుందని శ్రీ సత్య ఫైనాన్స్ పరిగి మేనేజర్ సంతోష్ కుమార్ అన్నారు. శ్రీ సత్య ఫైనాన్స్ కార్పొరేషన్ కంపెనీలో గండేడ్ మండలం కోత్లబాద్ గ్రామానికి చెందిన పోషల్ భాస్కర్ అనే వ్యక్తి శ్రీ సత్య ఫైనాన్స్ కంపెనీలు లోన్ తీసుకున్నారు. కొన్ని రోజులకు అకాల మృతి చెందాడు. శ్రీ సత్య ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఎడిఎల్సి ఇన్సూరెన్స్ ఉండడంతో పోషల్ భాస్కర్ అనే వ్యక్తి లోన్ పూర్తిగా మాఫీ ఇవ్వడం జరిగింది. బుధవారం ఎన్ఓసి లెటర్ మరియు ఆర్సి కార్డ్ గురువారం రోజు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కుల్కచర్ల క్యాషియర్ రమేష్, శ్రీసత ఫైనాన్స్ బిజినెస్ సీనియర్ బి. రాములు, రవికుమార్, నవీన్, శ్రీకాంత్ గౌడ్, ఆంజనేయులు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# తాండూరులో స్పెషల్ డ్రైవ్

## నిర్వహించిన టౌన్ పోలీస్‌లు

- 20మందిపై కేసులు నమోదు
- టౌన్ సీఐ సంతోష్ కుమార్ వెల్లడి



వాహనాలు తనిఖీలు చేస్తున్న దృశ్యం

**తాండూరు మేజర్ న్యూస్ (జూలై 3)**
తాండూరు పట్టణంలో గురువారం నాడు టౌన్ పోలీస్‌లు మైనర్ డ్రైవింగ్ ను అరికట్టడం కోసం స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహించరు. జిల్లా ఎస్ పి, నారాయణ రెడ్డి, డి ఎస్ పి బాల కృష్ణ రెడ్డిల ఆదేశాల మేరకు తాండూరు టౌన్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్. ఎచ్.ఓ.)సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ముమ్మురంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. టౌన్ లోని జూనియర్ కళాశాలలు, మరియు, పాఠశాల వద్ద మైనర్స్ డ్రైవింగ్ ను అరికట్టడం కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్లు సీఐ సంతోష్ కుమార్ పేర్కొన్నారు. మోటార్ బైక్ లు నడుపుతున్న 18ఏళ్ల లోపు ఉన్న ఇరవై మంది పైన, వాహనాలు ఇచ్చిన యజమానులపైన. మోటార్ వెహికిల్ యాక్ట్ ప్రకారం కేసులు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు బైక్ లు నడపకుండా వారి వారి పేరెంట్స్ మరియు విద్యా సంస్థల యాజమాన్యలు కూడా శ్రద్ధ తీసుకోవాలి అని పేర్కొన్నారు. పోలీస్ లకు కూడా ప్రతి ఒక్కరు సహకరించాలి అని టౌన్ సీఐ సంతోష్ కుమార్ కోరారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం

## పేదలకు వరం : ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :
చంపాపేట డివిజన్ పరిధిలోని చిలక లబస్తీకి చెందిన నిఖిత గత కొంతకాలంగా పలు ఆరోగ్య సమస్యలతో బాధ పడుతున్నారు. వారి యొక్క ఆర్థిక స్థితులు కుటుం బసభ్యులు ఎల్. బి.నగర్ శాసన సభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి ని సంప్రదించారు. వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి అట్టి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది. దానికి గాను వారికి 1,50,000(ఒక లక్ష యాభై వేల రూపాయలు) ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరు కావడం జరిగింది. ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం.సహాయనిధి దోహదపడుతుంది అని అన్నారు. ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుంది అని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో సింగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# బడంగ్ పేట్‌లో 2011 నాటి నుండి నేటి వరకు కబ్జాలు ఆగడమే లేదు...

▶▶ సామాన్యులు 23 ఫిర్యాదులు ఇచ్చిన ఏ అధికారికి చలనం రాలేదు... ▶▶ ఎన్నో పార్కు స్థలాలు, ఖాళీ స్థలాలు కబ్జాకు గురవుతున్నాయి ▶▶ బడంగ్ పేట్ బిజెపి మాజీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి




బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 03): 2011సం..గ్రామపంచాయతీగా ఉన్న బడంగ్ పేట్ లో కబ్జాదారులు ప్రభుత్వ స్థలాలు,పార్కు స్థలాలు, ఖాళీ స్థలాలు నేటి వరకు అన్యాకృతంగా ఆక్రమించుకొని సొమ్ము చేసుకుంటున్నారనీ బడంగ్ పేట్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ మాజీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి ఆవేదనతో వ్యక్తపరిచారు. ఎన్నో పార్కులు, ప్రభుత్వ స్థలాలను గుర్తించి సైన్ బోర్డులు ఏర్పాటుచేసిన స్థలాలు నేడు కబ్జాదారుల పరమై దర్జాగా బహుళ అంతస్తుల భవనాలు నిర్మిస్తున్నా కబ్జాదారులు అధికారుల అండతో ఈ అన్యాయం ఎన్నటికీ ఆగదా అని ప్రశ్నించారు...? ఎందరో సంబంధిత అధికారులు చేతులుడిగి చూస్తున్నారని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ మాజీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి మండిపడ్డారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్గుల్ బిజెపి కార్యాలయం నందు గురువారం కార్పోరేషన్ క్లస్టర్ 2అధ్యక్షులు రామిడి వీరకర్ణ రెడ్డి ఆధ్వర్యంలో నాదర్ గుల్ బీజేపీ నాయకులు కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో మున్సిపాలిటీలకు 90కోట్లు మంజూరయ్యని పాలాభిషేకం చేయించుకున్న నేటి ఎమ్మెల్యే ఆనాటి మంత్రి తో పాటు నాయకులు అన్ని పనులు అర్థాంతరంగా ఆగిపోయినా అడిగేవారు లేరని అన్నారు. కాంగ్రెస్ కొత్త ప్రభుత్వం ఏర్పడి 18నెలలు అయినా, ఇక్కడ బి ఆర్ఎస్ స్థానిక ఎమ్మెల్యే బడంగ్పేట్ వైపు చూడడం లేదని ఆరోపించారు. కార్పొరేషన్ లో ప్రభుత్వ స్థలాలు కబ్జాలకు గురవుతున్నాయి అని ఎన్ని సార్లు సంబంధిత అధికారులకు, అప్పటి స్థానిక మేయర్, అప్పటి మంత్రి నేటి ఎమ్మెల్యే లకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోకుండా, సామాన్యులు 23 ఫిర్యాదులను తూతూ మంత్రంగా వదిలేశారని ఆవేదన వెల్లబుచ్చారు. ఈ సమస్య కోర్టు పరిధిలో ఉందనితప్పించుకుంటున్నారని అన్నారు. 32వ డివిజన్ లో 23 అక్రమ రిజిస్టేషన్లు అయ్యాయని రుజువులతో సహా ఫిర్యాదు చేయగా అన్ రిజిస్టర్డ్ దస్తావేజులపై రిజిస్టేషన్ అయ్యాయని, టీ ఎస్ బీపాస్ లో అనుమతులు ఉండడంతో తాము రిజిస్ట్రేషన్ సమాధానం దాటవేస్తున్నారని చెరుకుపల్లి వెంకటరెడ్డి ఆరోపించారు. ఇట్టి విషయం పై స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కి ఫిర్యాదు చేసి ఐదు నెలలు గడిచిన ఇప్పటివరకు ఎలాంటి సమాధానం రాలేదని ఆయన అన్నారు. ఈ స్థలాలను కాపాడాలంటే ఇంకా ఎవరెవరికి ఎన్నిసార్లు ఫిర్యాదు చేయాలో, ప్రభుత్వ స్థలాలను కాపాడటానికి ప్రభుత్వ అధికారులు సహకరించకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. బడంగ్ పేట్ కార్పొరేటర్లను ఎన్నుకున్న ప్రజల ఆస్తులను కాపాడలేక పోయారని విమర్శిస్తూ, ప్రజల ఆస్తులు కాపాడవలసిన అధికారులు, ప్రజా ప్రతినిధులే కబ్జాదారులకు అండగా ఉండడంతో వారి ఆగడాలకు అడ్డుకట్ట వేసేది ఎవరని సూటిగా ఉన్నతాధికారులను ప్రశ్నించారు...? నేటికీ ప్రజాప్రతినిధులు లేకపోవడంతో కార్పొరేషన్ కమిషనర్ లేడీ డాన్ గా వివరిస్తూ కబ్జాదారులు ఇంకా ఎక్కువయ్యారని అన్నారు. ఈ సమావేశంలో బీజేపీ మాజీ ఎంపీటీసీ లు ఏనుగు రాంరెడ్డి, తర్రి మల్లేష్ యాదవ్, రాంబాబు, వేణుగోపాల్, శశివర్ధన్ రెడ్డి లు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి శ్రీశైలం పరమార్శ



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జులై 03) : మండల పరిదిలోని దేవునిపడకల్ గ్రామానికి చెందిన దాసరి మురారి గురువారం ఆకస్మాతగా మృతి చెందారు. మురారి మృతి విషయం తెలుసుకున్న దేవుని పడకల్ మాజీ సర్పంచ్ కడమోని శ్రీశైలం తన అనుచరులతో కలిసి మృతుడు మురారి ఇంటికి వెళ్లి నివాళులు అర్పించి, బాదిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతుని దహన సంప్కారాల ఖర్చుల నిమిత్తం తన వంతు సహకారగా 3 వేల రూపాయలు అందజేశారు. రామకృష్ణ పురం గ్రామానికి చెందిన శతబ్ది టౌన్ షిప్ చైర్మన్ కాసు శ్రీనివాస్ రెడ్డి బాదిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తు 4వేయిల రూపాయలు, అదేవిధంగా తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి మురారికి నివాళులు అర్పిస్తు 3వేయిల రూపాయల అర్థిక సహాయం బాదిత కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో దేవుని పడకల్ మాజీ సర్పంచ్ కాడమోని శ్రీశైలం, రాజమోని శంకర్, అంబటి బిక్షపతి, తుమ్మల మల్లేష్, బక్కి వేణు, జినుకుంట్ల నవీన్ గౌడ్, వర్కలా శ్రీను, దాస సత్యనారాయణ, అంబటి ఇస్తారీ, రావిచేడ్ లక్ష్మయ్య, రాజమోని జంగయ్య, దాస వెంకటరమణ, దాస విజయ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బాదిత కుటుబానికి గుజ్జరి రాఘవేందర్ ఆర్థిక సాయం




తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జులై 03) : మండల పరిదిలోని దేవుని పడకల్ గ్రామానికి చెందిన దాసరి మురారి గురువారం తెల్లవారు జామున అకస్మికంగా మృుఋతి చెందడం జరిగింది. మురారి మృతి విషయం తెలుసుకున్న పద్మశాలి సంఘం అధ్యక్షుడు, తలకొండపల్లి బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గుజ్జరి రావేంద్ర బాదిత కుటుంబాన్ని పరమార్శించి మృతుని కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని అందిస్తు బాదిత కుటుంబానికి త వంతు సహకారంగా 5వేల రూపాయలు ఆర్థిక సాయంగా అందజేయడం జరిగింది. అదేవిధంగా మార్కండేయ పొదుపు సంఘం ద్వార 5వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం సభ్యులు, మార్కండేయ పొదుపు సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిట వరం

★బాధిత కుటుంబీకులకు సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే కసిరెడ్డి, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ కిషన్‌రెడ్డి

★చెక్కుల వివరాలు తెలిపిన యూత్ కాంగ్రెస్ అసెంబ్లి అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్





మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 03): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఆరోగ్య పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ కోట్ల రూపాయల నిధులు వెచ్చిస్తున్నట్లు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఆమనగల్లు వ్యవసాయమార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డిలు అన్నారని యువజన కాంగ్రెస్ కల్వకుర్తి అసెంబ్లీ అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్ తెలిపారు. కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని వివిధ మండలాలతో పాటు మాడ్గుల మండలం ఇర్విన్‌కు చెందిన ఇద్దరితో పాటు, మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల 13మంది బాధితులకు గురువారం ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చెక్కులు పంపిణీ చేసినట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఇర్విన్ గ్రామానికి చెందిన జవాజీ దశరథ, కడారి జంగయ్యలకు నాగిల్ల మాజీ సర్పంచ్ బొజ్జ నరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూధిని కొండల్‌రెడ్డి, కల్లు తిరుపతిరెడ్డి, మాడ్గుల మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, ఏఎమ్‌సి డైరెక్టర్ పల్లె జంగయ్యగౌడ్, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు గాదెమోని చందు, ఇర్విన్ ఆతలయకమిటి చైర్మన్ పగడాల వెంకటయ్య (ధర్మ) వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులతో కలిసి ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి ఎమ్మెల్యే కసిరెడ్డి సహారంతో కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరుచేసిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని దళపతిగౌడ్ వివరించారు. ఈ కార్యక్రమంలో కెఎన్ఆర్ సేవాదళం అధ్యక్షులు మెకానిక్ బాబా, కాంగ్రెస్ నాయకులు ఎర్కలి శివగౌడ్, శ్రీశైలం, యువజన సంఘాల నాయకులు కమలేష్, బద్ది రమేష్ తదితరులు పాల్గొన్నారని దళపతిగౌడ్ వివరించారు.

# మార్కెట్ కమిటీ ఉద్యోగుల నిరసన కార్యక్రమం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జులై0 3) : మహబూబ్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న కార్యదర్శి భాస్కర్ పై అదే మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దాడి చేయడం పట్ల గురువారం ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులపై ప్రజా ప్రతినిధుల దాడి ముక్త కంఠంతో ప్రతి ఒక్కరూ ఖండించాలని కోరారు అదేవిధంగా టిఎన్జీవోఎస్ ఏఎంసి ఎంప్లాయిస్ కేంద్ర సంఘం అధ్యక్షుడు సిహెచ్ నరసింహ రెడ్డి, కార్యదర్శి ముక్రం ల ఆదేశాల మేరకు ఒక్కరోజు మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో ఉద్యోగులు నిరసన వ్యక్తం వ్యక్తం చేసినట్లు ఆయన తెలిపారు, మార్కెటింగ్ శాఖ ఉన్నత అధికారులు వైస్ చైర్మన్ పై చట్ట ప్రకారం చర్యలు తీసుకునేలా ప్రభుత్వానికి సిఫారసు చేసి ఆయనను ఆ పదివి నుండి తొలగించేందుకు చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగా మున్నూరు కాపు అభివృద్ధికి పాటుపడాలి

**బిజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్**





శంషాబాద్, మేజర్ న్యూస్ (జూలై 03) తెలంగాణ రాష్ట్ర మునురుకాపు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన బుక్క వేణుగోపాల్ ప్రముఖ మునురుకాపు సోదరులు డా. వినయ్ కుమార్ ని వారి స్వగృహం కలిసి శాలువాతో సత్కరచారు.అనంతరం బుక్క వేణుగోపాల్ మాట్లాడుతూ... పార్టీలకతీతంగా మునురుకాపు సోదరులు కలిసికట్టుగా మునురుకాపు సంక్షేమం కోసం పాట్టుపడాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు పుట్టాం పురుషోత్తం, కార్యదర్శి పెద్ది పెంటయ్య, సంఘం మాజీ రాష్ట్ర కార్యదర్శి, అంబర్పేట్ నియోజకవర్గం కోఆర్డినేటర్ ఉప్పు సత్యనారాయణ, దిల్సుఖ్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు అనంతుల నవీన్ పటేల్, విద్యార్థుల రాజకీయ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అనికేత్ కోశిగ, పెద్ద అంబర్పేట్ మున్సిపల్ 15 వ మర్పల్లి వార్డు నాయకులు పాశం కరుణాకర్, పాశం జైహింద్, పాశం యాదగిరి, పాశం కరన్ తదితరులు పాల్గొన్నారు.

# భూమి కలిగి ఉన్న ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలి : ఏడిఏ శోభారాణి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జులై 03) : భూమి కలిగి ఉన్న ప్రతి ఒక్క రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలని ఏడిఏ శోభారాణి సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ఫార్మర్ రిజిస్ట్రీ అనే కార్యక్రమము ప్రతిరోజు చేపట్టడం జరుగుతుందని ఆమనగల్లు వ్యవసాయ సహాయ సంచాలకులు శోభారాణి తెలిపారు, రిజిస్ట్రేషన్ ప్రక్రియ కార్యక్రమాన్ని వ్యవసాయ విస్తరణ అధికారులు, డివిజన్ పరిధిలో నీ ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి, మాడ్గుల మండలాలకు సంబంధించిన అన్ని గ్రామాల్లోని రైతు వేదికలలో ఫార్మర్ రిజిస్ట్రీ చేయడం జరుగుతుందని ప్రతి ఒక్క రైతు తమ ఆధార్ కార్డు, భూమి పాసుబుక్, ఆధార్ కార్డు లింక్ ఉన్న ఫోన్ నెంబరుతో ఫోన్ తీసుకొని వ్యవసాయ విస్తరణ అధికారి దగ్గరికి వెళ్లి ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలని సూచించారు. ఫార్మర్ రిజిస్ట్రీ అనేది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు తప్పనిసరి అవసరం అవుతుందన్నారు,భూమి కలిగి ఉన్న ప్రతి ఒక్క రైతుకు ఒక యూనిట్ గుర్తింపు సంఖ్య ఇవ్వబడుతుంది దీని ద్వారానే రాబోవు రోజుల్లో కేంద్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు అర్హులవుతారనీ ఆమె పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏ డి ఏ కోరారు.

# శిథిలావస్థలో ఉన్న గృహాలను తొలగించుకోవాలి : మున్సిపల్ కమిషనర్ శంకర్



ఆమనగల్లు మేజర్ న్యూస్ (జూలై 03) ఆమనగల్లు మున్సిపాలిటీ లోని 15 వార్డులలో ప్రమాదకర, శితిలావస్థలో ఉన్న కట్టడాలు, పాత గోడలను ఇండ్ల యజమానులు తొలగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ కమిషనర్ శంకర్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో శిథిలావస్థలో ఉన్న ఇండ్ల యజమానులు వాటిని తొలగించాలి లేదా, మరమ్మతులు చేసుకోవాలని సూచిం చారు,లేనియెడల



మున్సిపాలిటీ చట్టం ప్రకారం చర్యలు చేపట్టనున్నట్లు కమిషనర్ హెచ్చరించారు. అదేవిధంగా పట్టణంలోని మజీద్ ఆవరణలో ఉన్న బండెరు దొడ్డి స్థలాన్ని మునిసిపల్ వాహనాల పార్కింగ్ కోసం స్థలాన్ని చదును చేసే పనులు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు.

## అందుగుల రైతువేదికలో ముమ్మరంగా రైతు నమోదు కార్యక్రమం



మాడ్గుల, మేజర్న్యూస్ (జూలై 03): మాడ్గుల మండల అందుగుల రైతువేదికలో క్లస్టర్ వ్యవసాయ విస్థరణాధికారిణి జోత్స్న ఆధ్వర్యంలో రైతు నమోదు కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమానికి క్లస్టర్ పరిధిలోని గ్రామాలు, తాండాల రైతులుతమ ఆధార్ కార్డుతో పాటు ఆధార్కార్డుకు లింక్ అయివున్న ఫోన్తో వచ్చి వివరాలు నమోదు చేయించుకుంటున్నారు. ఈ సందర్భంగా ఏఈఓ జోత్స్న మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ పథకాలు పొందేందుకు రైతు నమోదు విధిగా చేయించాలన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు రైతులకంతా పిఎం కిసాన్, ఫసల్ భీమా యోజన , వాటర్ షెడ్ మేనేజ్మెంట్, ఎరువుల సబ్సిడీ వంటి పలు రకాల పథకాలను పొందడానికి ఈ రైతు కార్డు దోహదం చేస్తుందని ఆమె వివరించారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ పరిధిలోని వివిధ గ్రామాలు, తాండాల రైతులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల తరపున పోరాడే సంఘం టిడబ్ల్యూ జేఎఫ్

- టీడబ్ల్యూజేఎఫ్ నేషనల్ కమిటీ మెంబర్ దేవేందర్
-రాజేంద్రనగర్ నియోజకవర్గ అధ్యక్షులు ఏ.గోపాల్



శంషాబాద్, మేజర్ న్యూస్ (జూలై 03) : జర్నలిస్టుల తరపున పోరాడే ఏకైక సంఘం టి డబ్ల్యూ జేఎఫ్ అని ఆ సంఘం నేషనల్ కమిటీ మెంబర్ బి. దేవేందర్ , రాజేంద్రనగర్ నియోజకవర్గం అధ్యక్షులు ఎలిమినేటి గోపాల్ అన్నారు. గురువారం శంషాబాద్ లో జర్నలిస్టు ఎస్.హరీశ్వర్ రెడ్డికి సభ్యత్వం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ... తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ చేస్తున్న పోరాటాలను గుర్తించి సంఘంలో చేరడం అభినందనీయమని అన్నారు. రానున్న రోజుల్లో జర్నలిస్టుల సమస్యలపై పోరాటాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నియోజకవర్గ కోశాధికారి ఏ.భానుమూర్తి , సలహాదారు కే.యాదయ్య, కటికల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# పత్రికా విలేకరులకు, మున్సిపల్ కమిషనర్కు ధన్యవాదాలు : యంజాల శివకుమార్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 03):జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో గత మూడు సంవత్సరాలుగా తీరని సమస్యలను పత్రికల ద్వారా ప్రచారణ చేసి, ఆ సమస్యలను మున్సిపల్ అధికారుల ద్వారా పరిష్కరించే విధంగా కృషిచేసిన పత్రిక విలేకరులందరికీ జల్ పల్లి ఎమ్మార్పీఎస్ నాయకులు యంజాల శివకుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే పత్రికలలో ప్రచారమైన వార్తలకు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించిన మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్ ను మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించి వారికి కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాపోల్ బాలరాజ్, యంజాల జంగయ్య, రాపోల్ శ్యామ్ రావు తదితరులు ఉన్నారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షులను సన్మానించిన చేవెళ్ల నాయకులు



చేవెళ్ల,మేజర్న్యూస్(జూలై 2) : భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన చింతల రాంచందర్రావు గురువారం ఆయన నివాసంలో మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం ఆధ్వర్యంలో చేవెళ్ల మండల బీజేపీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. బీజేపీ రాష్ట్ర వ్యాప్తంగా మరింత బలోపేతం చేయాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ప్రధాని మోడీ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డా. లక్ష్మణ్ జన్మదినం సందర్భంగా శంషాబాద్ విమానాశ్రమం కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన కలిసిన వారిలో బీజేపీ నాయకులు డా. మల్గారి వైభవ్రెడ్డి, నాగరాజు తదితరులు ఉన్నారు.

# పాల్మాకుల్లో నీటి సమస్య పరిష్కారం





శంషాబాద్, మేజర్ న్యూస్ (జూలై 03) : శంషాబాద్ మండల పరిధిలోని పాలమాకుల గ్రామంలో గత 20 రోజుల నుంచి ఉన్న నీటి సమస్యని పాలమాకుల కాంగ్రెస్ పార్టీ నాయకులు రెండు బోర్లు వేసి అందులో పుష్కలంగా నీరు రావడంతో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. దీనికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ స్పందించి పాలమాకులలోని అన్ని బోర్లలో మోటర్లు పైప్ కనెక్షన్లు తక్షణమే మంజూరు చేయించి పాలమాకులలోని నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కి పాలమాకుల కాంగ్రెస్ నాయకుల తరపున, పాలమాకుల గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శంషాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కోటేశ్వర్ గౌడ్, బ్యాంకు చైర్మన్ శ్రవణ్ కుమార్, శంషాబాద్ మండల్ మైనార్టీ ప్రెసిడెంట్ ఫక్రుద్దీన్ అలీ, బ్యాంకు డైరెక్టర్ శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి గుడాల కృష్ణ, మాజీ ఎంపిటిసి రవీందర్, గుర్రంపల్లి శ్రీనివాస్, బుద్ధం ఆంజనేయులు, మండల ట్రేసర్ ప్రభాకర్, కిరణ్, గోపాల్, సత్తయ్య, మురళి, మనోజ్, మహేందర్, మల్లికార్జున్, శ్రీధర్, రాజు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

**సీఐటీయూ మండల నాయకులు సామెల్**



శంషాబాద్, మేజర్ న్యూస్ (జూలై 03) : శంషాబాద్ న్సిపల్ కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మె ను జయప్రదం చేయాలని శంషాబాద్ మున్సిపల్ కమిషనర్ కు సమ్మె నోటీసు సమర్పించారు.ఈ సందర్భంగా సిఐటియు మండల నాయకుడు జగ్గల సామెల్ మాట్లాడుతూ... జూలై 9న దేశవ్యాప్తంగా సమ్మె జరుగుతుంది మున్సిపల్ కార్మికుల సమస్యలపై మున్సిపల్ కార్మికులకు పర్మినెంట్ చేయాలని ప్రమాద బీమా సౌకర్యం 10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు ఉన్నటువంటి చట్టాలను ఈరోజు నిర్వీర్యం చేసి 44 చట్టాలను 4 కోడ్ లుగా మార్చి కార్మికులను మోసం చేస్తుందని అన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం స్పందించి 4 కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపాలిటీ జిల్లా సహాయ కార్యదర్శి డి నాగేష్, మండల మున్సిపల్ కార్మికుల సంఘం అధ్యక్షుడు ప్రవీణ్, మండల ఉపాధ్యక్షులు యాదమ్మ, ఇందిరా, దశరథ, తదితరులు పాల్గొన్నారు.

# చిగురింత బాల్రెడ్డి హఠాన్మరణం

★ఘన నివాళులర్పించిన మాజీ మేయర్ పారిజాత రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 03): బాలాపూర్ చౌరస్తాలో ఇండియన్ పెట్రోల్ బంక్ యజమాని చిగురింత పెద్ద బాల్ రెడ్డి హఠాన్మరణం, ఆయన మృద్దేవానికి ఘన నివాళులర్పించిన మాజీ మంత్రి నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి తో పాటు మాజీ మేయర్ పారిజాత రెడ్డి హాజరయ్యారు.మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బాలాపూర్ గ్రామానికి చెందిన బాలాపూర్ చౌరస్తా ఇండియన్ పెట్రోల్ బంక్ యజమాని చిగురింత పెద్ద బాల్ రెడ్డి హఠాన్ మరణం చెందారు. విషయం తెలుసుకున్న మహేశ్వరం శాసనసభ్యురాలు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆయన నివాసానికి వెళ్లి పార్థివ దేవాహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి నాయకులు, పార్టీలకతీతంగా నాయకులు బాలాపూర్ గ్రామస్తులు తదితరులు పాల్గొని ఘన నివాళులర్పించారు.